# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1






ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 264 | శుక్రవారం 19-09-2025 | పేజీలు : 12 | వెల-3


# GST ౨.౦ గేమ్ చేంజర్

ఈ సంస్కరణలతో 140 కోట్ల మందికి లబ్ధి: సీఎం
ఆర్థిక వ్యవస్థలోకి 2 లక్షల కోట్ల నగదు ప్రవాహం
సంస్కరణలకు మద్దతిచ్చిన మొదటి రాష్ట్రం మనదే
రాష్ట్ర ఖజానాకు రూ.8 వేల కోట్ల నష్టం.. అయినా ఆ మేరకు ఏపీ ప్రజలకు లబ్ధి
మోదీ దేశానికి సంపద.. పన్నుల తగ్గింపుతో డిమాండ్, ఉత్పాదకత పెరుగుతాయి
తద్వారా కొత్త ఉద్యోగాలు వస్తాయి
పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతుంది
అప్పులు చేసి సంక్షేమం ఇస్తే మనుగడ ఉండదు
జీఎస్టీపై చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు
ప్రజలకు, ఆర్థిక వ్యవస్థలకూ లాభదాయకం
ఆర్థిక ఆటుపోట్లున్నా దేశ ప్రగతి కోసం మద్దతు
జీఎస్టీ 2.0 ప్రయోజనాలు అందరికీ తెలియాలి
అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



2లో

# మెగా డీఎస్సీ సభ వాయిదా



## భారీ వర్షాల నేపథ్యంలో నిర్ణయం

మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేసేందుకు శుక్రవారం అమరావతిలో నిర్వహించతలపెట్టిన సభ వాయిదా పడింది. ఈ మేరకు డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృషా?రెడ్డి గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం గుంటూరులో భారీ వర్షాల కారణంగా అభ్యర్థుల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని సభను వాయిదా వేయాలనే నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. సభను ఎప్పుడు నిర్వహించాలనే దానిపై తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రకటన వెలువడేసరికే రాయలసీమ జిల్లాల నుంచి అభ్యర్థులు బయల్దేరారు. వాయిదా సమాచారం తెలియగానే మధ్యలో వెనుదిరిగారు.



## శాసనమండలిలో మనకు బలం ఉంది: జగన్

వైసీపీ ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం
మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం - ప్రజా సమస్యలపై గళం విప్పాలని సూచన

2లో



# కొత్త ఠాణాలు ఎప్పుడో..?!

ఏళ్ల తరబడి కాగితాల్లోనే మూలుగుతున్న ప్రతిపాదనలు
ఉమ్మడి జిల్లాలో గతంలోనే 3 పోలీసస్టేషన్లు, 6 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు ప్రతిపాదనలు
నడికూడ, మేడారం, అలుబాకలో ఏర్పాటు చేయాలని నిర్ణయం
కేయూ, జనగామ, నర్సంపేట, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లిలో ట్రాఫిక్ పోలీసస్టేషన్‌లకు ప్రతిపాదనలు
పోలీసకమిషనరేట్ పరిధిలో రెండు పోలీసస్టేషన్లు అవసరంగా గుర్తింపు
అప్‌గ్రేడేషన్‌కు నోచుకోని పోలీసస్టేషన్లు.. సిబ్బంది కొరతతో అవస్థలు..

2లో

కొత్త ఠాణాలు, ట్రాఫిక్ పోలీసస్టేషన్ల ఏర్పాటు కాగితాలకే పరిమితమవుతోంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో కొత్తగా ఠాణాల ప్రతిపాదనలు మూలుగుతున్నాయి. కొత్త జిల్లాలు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసినా ఫలితం లేకుండా పోతోంది. వీటితో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొత్తగా మరో రెండు పోలీసస్టేషన్ల కోసం చేసిన ప్రతిపాదనల ఫైలు కదలటం లేదు. దీనికి తోడు ఏళ్ల తరబడి పోలీసస్టేషన్లు అప్‌గ్రేడేషన్‌కు నోచుకోవటం లేదు. దీంతో చాలా పోలీసస్టేషన్లలో అరకొర సిబ్బందితో స్టేషన్లను నెట్టుకురావాల్సి వస్తోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



# ప్రజలకు, ఆర్థిక వ్యవస్థలకు లాభదాయకం

ఆర్థిక ఆటుపోట్లున్నా దేశ ప్రగతి కోసం మద్దతు
అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

2లో

## 5 ప్రధాన ఆలయాలకు ఛైర్మన్లు



# మండలి నుంచి వైసీపీ వాకౌట్... మంత్రుల తీరుపై బొత్స ఫైర్

మంత్రుల సమాధానాలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయన్న బొత్స
మంత్రి ఆనం తీరుపై తీవ్ర అసంతృప్తి
మంత్రి పదవికి ఆనం రాజీనామా చేయాలని డిమాండ్

ఏపీ శాసనమండలిలో మంత్రులు ఇస్తున్న సమాధానాలు అత్యంత బాధ్యతారహితంగా ఉన్నాయని ఆరోపిస్తూ వైసీపీ ఎమ్మెల్సీలు సభ నుంచి వాకౌట్ చేశారు. ముఖ్యంగా దేవాలయాల భద్రతకు సంబంధించిన ప్రశ్నకు మంత్రి వ్యంగ్యంగా బదులిచ్చారని, దీనికి నిరసనగా తాము సభను బహిష్కరించామని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తెలిపారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుపతి, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన దురదృష్టకర ఘటనలపై తాము ప్రశ్న అడిగితే, ప్రభుత్వం సూటిగా సమాధానం చెప్పలేదని బొత్స విమర్శించారు.

2లో



## విపక్షనేత హోదా ఇస్తేనే సభకు వస్తా



లేదంటే నామీడియాతో మాట్లాడుకుంటా!
మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయండి - వైసీపీఎల్పీ సమావేశంలో జగన్ నిర్దేశం

అసెంబ్లీలో విపక్ష నేత హోదాపై మాజీ సీఎం తిరిగి అదే పాట పాడారు. ప్రతిపక్ష నేత పదవి ఇచ్చేస్తే సభకు వస్తానని తన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆయన తెలిపారు. తద్వారా తాను, ఎమ్మెల్యేలు ఈసారీ అసెంబ్లీ బయటే ఉంటామని చెప్పేశారు. శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలని ఎమ్మెల్సీలకు ఆయన

# జీఎస్టీ 2.0 గేమ్ చేంజర్

జీఎస్టీ 2.0 సంస్కరణలను దేశ ప్రగతికి గేమ్ చేంజర్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివరి?ంచారు. వీటివల్ల దేశ ఆర్థిక వ్యవస్థలోకి రూ.2 లక్షల కోట్ల నగదు ప్రవాహం వస్తుందని తెలిపారు. 140 కోట్ల మంది దేశ ప్రజలు లబ్ధి పొందుతారని అన్నారు. రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా.. ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. నాలుగు శ్లాబుల జీఎస్టీ పన్ను విధానాన్ని 2 శ్లాబులకు కుదించి మరింత సరళీకృతం చేశారని.. అలాగే 12 శాతం పన్ను పరిధిలో ఉన్న 99 శాతం వస్తువులు జీరో శాతానికి రావడం ప్రజలకు నిజమైన పండుగేనని చెప్పారు. వారికి దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలన్నీ ఒకేసారి వచ్చినట్లేనని అన్నారు. గురువారం శాసనసభలో.. జీఎస్టీ సంస్కరణలతో 140 కోట్ల ప్రజలకు మేలు చేస్తున్న ప్రధాని మోదీని మనసూర్తిగా అభినందిస్తున్నామంటూ చంద్రబాబు తీర్మానం చదివి వినిపించారు. అనంతరం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జీఎస్టీ 2.0 సంస్కరణలకు ఆమోదం తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిని సభ్యులందరూ ఆమోదించినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష?రాజు ప్రకటించారు. జీఎస్టీ సంస్కరణలు అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు మేలుచేసే అత్యుత్తమైన సంస్కరణలని సీఎం చర్చ సందర్భంగా చెప్పారు. వీటికి మద్దతిచ్చిన మొదటి రాష్ట్రం మనదేనన్నారు. 'ఈ ఏడాది 4.19 ట్రిలియన్ డాలర్ల జీడీపీ, 2,880 డాలర్ల తలసరి ఆదాయం, 760 బిలియన్ డాలర్ల ఎగుమతుల స్థాయికి దేశం ఎగబాకింది. 2014లో పదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని ప్రధాని మోదీ 11 ఏళ్లలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారు. మరో రెండేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. ఎర్నెస్ట్ అండ్ యంగ్ నివేదిక ప్రకారం 2038 నాటికి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. ఇంత ఉజ్వల అభివృద్ధికి కారణం సరైన సమయంలో సరైన వ్యక్తి మోదీ రూపంలో మన దేశానికి ప్రధానమంత్రి కావడమే' అని ప్రశంసించారు. ఆయన దేశానికి సంపదన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**మద్దతివ్వాల్సింది పోయి.. పారిపోతారా..?** ఇన్ని భారీ సంస్కరణలు జరుగుతుంటే వైసీపీ ఎమ్మెల్యేలు మద్దతివ్వాల్సిందిపోయి అసెంబ్లీకి రాకుండా పారిపోయారు. ప్రజలకు మేలుచేసే సంస్కరణలకు మద్దతివ్వడం ఇష్టం లేకపోతే.. కనీసం అర్థం చేసుకునే ప్రయత్నమైనా చేయాలి. సంపద సృష్టించలేని వారికి సంక్షేమం ఇచ్చే అధికారం లేదు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే మనుగడ ఉండదు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యం.

**ప్రభుత్వానికి రూ.800 కోట్లు మిగులు** జీఎస్టీ 2.0లో భాగంగా ఆరోగ్య బీమా ప్రీమియంపై ఉన్న 18 శాతం పన్నును తీసివేయడం వల్ల ప్రభుత్వం ప్రతిపాదించిన యూనివర్సల్ హెల్త్‌కేర్ పథకానికి రూ.800 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. 2 శ్లాబుల పన్ను విధానం, ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్లు చిన్నవ్యాపారాలకు మార్గం సుగమం చేస్తాయి. రా మెటీరియల్స్, ప్యాకేజింగ్, వ్యవసాయ వస్తువులపై పన్ను తగ్గడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ ఊపందుకుంటుంది. మూడ్రోజుల్లో ఆటోమేటిక్‌గా వ్యాపారాల రిజిస్ట్రేషన్ వల్ల కార్యకలాపాలు వేగంగా జరుగుతాయి. రాష్ట్రాల మధ్య సరిహద్దు చెక్‌పోస్టులు లేకపోవడం వల్ల 30% వేగంగా రవాణా కార్యకలాపాలు జరుగుతాయి. పన్ను రీఫండ్ ఆటోమేటిగ్గా జరగడం వల్ల నిధుల లభ్యత పెరిగి వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఏఐని ఉపయోగించుకుని ఉల్లంఘనలు జరిగిన చోటనే తనిఖీలు, విచారణలు ఉంటాయి. అందరినీ ఇబ్బంది పెట్టడం ఉండదు.

**అదుతే ఫలితాలు..** 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రస్తుతానికి పరోక్ష పన్నుదారులు 65 లక్షల నుంచి 1.51 కోట్లకు (132 శాతం) పెరిగారు. 2018లో జీఎస్టీ వసూళ్లు రూ.7.19 లక్షల కోట్లు ఉండగా.. 2025 నాటికి రూ.22.08 లక్షల కోట్లకు పెరిగాయి. రెండు శ్లాబులను పూర్తిగా తీసేయడం.. వందల కొద్దీ వస్తువులపై పన్నులు సవరించడం (తగ్గించడం) వల్ల వినియోగం పెరుగుతుంది. దీంతో డిమాండ్, ఉత్పాదకత పెరుగుతాయి. తద్వారా కొత్త ఉద్యోగాలు వస్తాయి. వాటి రాకతో పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతుంది. ఈ సంఖ్య పెరిగితే పన్నులు మరింత తగ్గుతాయి. పాలు, పనీర్, పెరుగుపై ఉన్న 5 శాతం పన్నుతీసివేశారు. నిత్యావసరాలు, షాంపూ, టూత్‌పేస్ట, తలనూనెలు, సబ్బులు, వెన్న నెయ్యి, వంటపాత్రలపై ఉన్న 12 శాతం పన్ను 5 శాతానికి తగ్గుతోంది. కార్లు, ఫ్రిజ్‌లు, ఏసీలపై పన్ను 18 శాతానికి తగ్గించారు. ఇలా అన్ని రంగాల్లోనూ.. ముఖ్యంగా వ్యవసాయ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో పన్నులు తగ్గడం ప్రజలకు మేలు చేసే అంశం.

**11 ఏళ్లలో ఎన్నో సాధించాం..** 2014 తర్వాత 144 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వచ్చాయి ఎయిర్‌పోర్టులు రెట్టింపు అయ్యాయి. 60 శాతం హైవేలు కొత్తగా వేశారు. డీబీటీ లావాదేవీలు 90 శాతం పెరిగాయి. 2.7 కోట్ల ఇళ్ల నిర్మాణం జరిగింది. రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 34 శాతం పెరిగాయి. స్వదేశీ రక్షణ వ్యవస్థలు తయారు చేసుకున్నాం. 80 కోట్ల మందికి బియ్యం పంపిణీ జరుగుతోంది. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారు. స్టార్టప్‌లు 350 నుంచి లక్షన్నరకు పైగా పెరిగాయి. వందల ఉత్పత్తుల ధరలు 22వ తేదీ నుంచి తగ్గిపోతున్నాయి. వీటిపై ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేస్తున్నాం. 22 నుంచి అక్టోబరు 22 వరకు ఈ అవగాహన కార్యక్రమం కొనసాగాలి.

**6 గంటలు మనసుపెట్టి..** ఎమ్మెల్యేలు 6గంటలు మనసు పెట్టి అసెంబ్లీలో కూర్చుని సమస్యలు అర్థం చేసుకోవాలి. మంత్రులు, సంబంధిత అధికారులు సభలో ఉండాలి. ఈ అసెంబ్లీ 175 మంది కోసం కాదు.. ఐదు కోట్ల మంది భవిష్యత్ కోసం. ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో నమ్మకంతో ప్రార్థనలు చేస్తాం. చట్టసభలు పవిత్ర దేవాలయాలు. రేట్ల తగ్గింపుపై ప్రచారమే కాదు.. ప్రజల మనోభావాలకు అనుగుణంగా సంస్కరణలు తెచ్చే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుంది. నేను వారానికి 3 రోజులు యోగా చేస్తున్నా.. యోగా దినోత్సవం రోజున మీరంతా ఫొటోలకు పోజులిచ్చారు.. కానీ రోజూ చేయడం లేదు కదా! రోజు యోగా చేయండి.. ఆరోగ్యానికి మంచిది. భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉండాలి. ఇందులో తెలుగువారి పాత్ర ప్రముఖంగా ఉండాలనేదే నా ఆకాంక్ష. జీఎస్టీ సంస్కరణలతో స్వరా?ంధ్ర విజన్-2047లోని 10 సూత్రాలు ఊపందుకుంటాయి.

# కొత్త ఠాణాలు ఎప్పుడో..?!

**కాగితాల్లోనే కొత్త ఠాణాలు** కొత్త ఠాణాల ప్రతిపాదనలు అటకెక్కుతున్నాయి. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో 45 పోలీసస్టేషన్లు ఉండగా, భూపాలపల్లిలో 13 పీఎస్‌లు, ములుగు జిల్లాలో 10, మహబూబాబాద్ జిల్లాలో 18 పోలీసస్టేషన్‌లు ఉన్నాయి. మొత్తం గా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 86 పోలీసస్టేషన్లు ఉండగా, పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీలతో కొత్తగా మరిన్ని పోలీసస్టేషన్లు అవసరంగా గుర్తించారు. 2018లోనే ములుగు జిల్లా మేడారంలో పోలీసస్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించారు. మేడారంలో నిత్యం పూజలు జరుగుతుండటంతో పాటు వేలాది మంది భక్తులు రోజు వస్తుండటంతో ఇక్కడ ప్రత్యేక పోలీసస్టేషన్ అవసరంగా గుర్తించి ప్రతిపాదనలు పంపించారు. పోలీసస్టేషన్ నిర్మాణం కూడా పూర్తి చేశారు. కానీ, ఇప్పటి వరకు సిబ్బంది కేటాయింపులు చేసి, స్టేషన్ ప్రారంభించలేదు. దీంతో ప్రస్తుతం రిజర్వుడు పోలీసులకు షెల్టర్‌గా మారింది. ఇక ములుగు జిల్లా వెంకటాపురం మండలం అలుబాకలో కూడా పోలీసస్టేషన్ కోసం 2018లోనే ప్రతిపాదనలు చేశారు. చత్తీసగడ్‌కు సరిహద్దులో ఉండటంతో మావోయిస్టుల ఉనికితోపాటు గంజాయి లాంటి అక్రమ దందాను అరికట్టేందుకు అలుబాక స్టేషన్ అవసరంగా గుర్తించి చేసిన ప్రతిపాదనలు ఏడేళ్లుగా కాగితాల్లోనే మూలుగుతున్నాయి. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నడికూడ గ్రామాన్ని 2018 ఆగస్టు 27న నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. అయితే కొత్త మండలానికి పోలీసస్టేషన్‌ను ఇవ్వలేదు. ఏడేళ్లుగా పరకాల పోలీసస్టేషన్ పరిధిలోనే కొనసాగుతోంది. దీంతో శాంతిభద్రతల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తోంది.

తాజాగా వరంగల్ నగరంలో కొత్తగా రెండు పోలీసస్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించారు. సుబేదారి, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధి ఎక్కువగా ఉండటంతో పునర్విభజన చేసి మరో రెండు కొత్త పోలీసస్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. ఇవీ కూడా అమలుకు నోచుకోలేదు. దీంతో నగరంలో శాంతిభద్రతల బాధ్యతలు ఖాకీలకు భారంగా మారుతున్నాయి. దొంగతనాలు, గంజాయి స్మగ్లింగ్, అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**ట్రాఫిక్ పోలీసస్టేషన్లు..** కొత్తగా జిల్లాలు ఏర్పడటం.. నగరం భారీగా విస్తరిస్తుండటంతో పాటు జనాభా సైతం భారీగా పెరుగుతోంది. దీంతో రహదారులు జామ్ అవుతున్నాయి. వరంగల్ నగరంలో కాజీపేట, హనుమకొండ, వరంగల్‌లోనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటితో పాటు కాకతీయ యూనివర్సిటీ పరిధిలో మరో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. హసన్‌పర్తి, ఎల్కతుర్తి వరకు నగరంలో కలిసిపోయింది. వడ్డెపల్లి, హనుమకొండ ఆర్టీసీ డిపో ఏరియా మొత్తం కూడా కాజీపేట ట్రాఫిక్ పరిధిలో ఉండటం పోలీసులపై భారం పడుతోంది. కాజీపేట నుంచి మడికొండ, పెద్దపెండ్యాల నుంచి స్టేషన్ ఘన్‌పూర్ వరకు నగరం విస్తరిస్తుంది. ఈ క్రమంలో కాజీపేట ట్రాఫిక్ సిబ్బందిపై అదనపు భారం పడుతోంది. ఈ క్రమంలో కేయూ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఏడేళ్ల కిందట చేసిన ప్రతిపాదనలకు మోక్షం లభించటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే కొత్తగా మిల్స్‌కాలనీ స్టేషన్ పరిధిలో కూడా మరో ట్రాఫిక్ స్టేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. మామునూరు ఎయిర్‌పోర్టుతో పాటు కాకతీయ టెక్స్‌టైల్ పార్కు విస్తరిస్తుండటంతో ట్రాఫిక్ భారీగా పెరుగుతోంది. ఈ ప్రాంతంలో కూడా మరో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై అధికారులు దృష్టి పెట్టాలని నగరవాసులు కోరుతున్నారు. ఇక కొత్తగా ఏర్పడిన భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో ట్రాఫిక్ పోలీసస్టేషన్లను ఏర్పాటు చేయాలని 2019లోనే ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారు. భూపాలపల్లిలో ట్రాఫిక్ పోలీసస్టేషన్ కోసం 2020లోనే స్థల సేకరణ కూడా చేశారు. ఇప్పటివరకు కొత్త జిల్లాల్లో ట్రాఫిక్ పోలీసస్టేషన్ల ఊసే లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంశాఖ మంత్రిగా ఉండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన నూతన ఠాణాలు, ట్రాఫిక్ పోలీసస్టేషన్లపై అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకురావటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**స్థాయి పెంచరు.. సిబ్బందిని ఇవ్వరు..** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పోలీసస్టేషన్లలో సిబ్బంది కొరత వేధిస్తోంది. సెలవు పెట్టాలన్న పోలీసులకు నిరీక్షణ తప్పటం లేదు. ప్రధానంగా కొత్త పోలీసస్టేషన్‌ను ఏర్పాటు చేసినప్పుడు ఎఫ్ గ్రేడ్ కేటగిరీలో సిబ్బంది నియమిస్తారు. ఎఫ్ కేటగిరీ పోలీసస్టేషన్‌లో ఎస్సై, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ కలిపి మొత్తం 28మంది ఉండాలి. అయితే ఇటీవల కొత్తగా భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం ఏర్పాటు చేశారు. ఈ మండల పోలీసస్టేషన్‌లో ఒక ఎస్సై, మరొకరు సెంకడ్ ఎస్సైతో పాటు ముగ్గురు హెడ్‌కానిస్టేబుల్స్, ఆరుగురు కానిస్టేబుల్స్, ఒక మహిళ కానిస్టేబుల్‌ను నియమించారు. మొత్తం 12మంది మాత్రమే గోరికొత్తపల్లి పోలీసస్టేషన్‌కు కేటాయించారు. 28మంది సిబ్బంది చేయాల్సిన పనిని 12మందితో చేయిస్తున్నారు. దీంతో సెలవు పెట్టే అవకాశం పోలీసులకు దొరకటం లేదు. అలాగే ఈ కేటగిరి పోలీసస్టేషన్‌లో 45మంది, డీ కేటగిరి స్టేషన్‌లో 55మంది సిబ్బంది డ్యూటీస్ చేయాల్సి ఉంటుంది. అయితే ఏళ్ల తరబడి ఏ పోలీసస్టేషన్ స్థాయిని కూడా పెంచటం లేదు. ఏ కేటగిరిలో ఉన్న సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించటం లేదు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసస్టేషన్లలో పోలీసులకు సెలవులు బంగారమయ్యాయి. పండుగలు, పబ్బాలుకు కూడా సెలవుల కోసం నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి సారించి కొత్త ఠాణాలతో పాటు నగరాల్లో కొత్త ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయటంతో పాటు పోలీసస్టేషన్ల స్థాయిని పెంచి సిబ్బంది నియామకం చేయాలనే డిమాండ్ వినిపస్తోంది.

# పెట్టుబడుల కోసం ఢిల్లీకి

**నేడు పబ్లిక్ అఫైర్స్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**కార్ల్స్‌బర్గ్, అమెజాన్, కార్లైల్, గోద్రెజ్, ఉబర్ ప్రతినిధులతో సమావేశాలు**

**న్యూజెర్సీ గవర్నర్ మరీ్ఫ్, డబ్ల్యూఈఎఫ్ అధ్యక్షుడు బ్రెండేతో సీఎం భేటీ**

**రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్న కార్ల్స్‌బర్గ్**

రాష్ట్రానికి పెట్టుబడుల కోసం పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో భేటీకానున్నారు. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా బిజీబిజీగా గడపనున్నారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, మీడియా, న్యాయ, ఇతర రంగాల సంస్థలు సభ్యులుగా ఉన్న 'పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా' 12వ వార్షిక సదస్సులో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగిస్తారు. కార్ల్స్‌బర్గ్, అమెజాన్, కార్లైల్, గోద్రెజ్, ఉబర్ తదితర సంస్థల ప్రతినిధులతో విడివిడిగా భేటీ అయి.. రాష్ట్రంలో పెట్టుబడులు, ప్లాంట్ల విస్తరణపై చర్చిస్తారు. సదస్సుకు ముందు తాజ్‌ప్యాలెస్ హోటల్‌లో అమెరికాలోని న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి.మరీఫ్‌తో, తర్వాత ప్రపంచ ఆర్థిక సంస్థ (డబ్ల్యూఈఎఫ్) అధ్యక్షుడు బోర్జ్ బ్రెండేతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ ఏడాది జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దవోస్‌లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పాల్గొన్న సీఎం రేవంత్.. తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలని బోర్జ్ బ్రెండేను కోరారు. తాజాగా మళ్లీ ఆయనతో సీఎం భేటీకానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను సీఎం రేవంత్ కలవనున్నారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర నిధులు, సహాయం కోరనున్నారు. కాగా, డెన్మార్క్‌కు చెందిన ప్రముఖ అంతర్జాతీయ మద్యం తయారీ సంస్థ కార్ల్స్‌బర్గ్ రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైంది. సీఎంతో ఆ సంస్థ ప్రతినిధుల భేటీ అనంతరం దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.



## శాసనమండలిలో మనకు బలం ఉంది: జగన్

శాసనమండలిలో పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వినియోగించుకోవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. మండలిని వేదికగా చేసుకొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ అధ్యక్షతన లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్సీలకు జగన్ మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం అసెంబ్లీలో బీజేపీ, జనసేన, టీడీపీ అధికార పక్షంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని జగన్ పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేయాలని చాలామంది సలహాలిచ్చినా, కొందరు టీడీపీ సభ్యులను పార్టీలోకి లాక్కోవాలని చెప్పినా తాము అలా చేయలేదని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కూడా దారుణంగా ఉందని అభిప్రాయపడ్డారు. శాసనమండలిలో వైసీపీకి బలం ఉందని... ఆ బలాన్ని ఉపయోగించుకొని ప్రజా సమస్యలపై గట్టిగా గళం విప్పాలని ఎమ్మెల్సీలకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## ప్రజలకు, ఆర్థిక వ్యవస్థలకు లాభదాయకం

జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు, ఆర్థిక వ్యవస్థలకు లాభదాయకమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'దేశంలోని ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూర్చే చారిత్రక నిర?యం ఇది. 140 కోట్ల మంది ప్రజలకు మేలు చేసే ఈ సంస్కరణలకురాష్ట్రం నిర్మాణాత్మక సహకారం అందించడం గర్వకారణం. రాష్ట్ర ఆదాయానికి నష్టం వాటిల్లినా సామాన్యుల ప్రయోజనాల కోసం ఈ సంస్కరణలను బలంగా సమర్థించాలని సీఎం చెప్పారు. రాష్ట్రానికి ఆర్థిక ఆటుపోట్లున్నా దేశం కోసం ఈ నిర?యం తీసుకున్నారు. ఈ సంస్కరణలు వ్యాపారాలను సులభతరం చేస్తాయి. పన్ను వ్యవస్థల్లో పారదర్శకత పెంచుతాయి. పరిశ్రమల అభివృద్ధికి, ప్రజల కొనుగోలు శక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయి. కొత్త పెట్టుబడులు ఆకర్షిస్తాయి. స్థిరమైన వృద్ధి దిశగా దేశాన్ని నడిపిస్తాయి. వ్యవసాయ రంగంలో వాడే ఎరువులు, యంత్రాల రేట్లు తగ్గడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజల వృద్ధి చెందుతారు.పాలు, పెరుగు, వెన్న, సబ్బులు, షాంపూలపై పన్నులు తగ్గడంతో కుటుంబ బడ్జెట్లు తగ్గుతాయి. సిమెంటు రేట్లు తగ్గడం వల్ల గృహనిర్మాణ వ్యయాలు తగ్గి, అమ్మకాలు పెరుగుతాయి. అత్యవసర మందులపై పన్ను సున్నాశాతం చేయడంతో ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. బీమా ప్రీమియంపై పన్ను ఎత్తేయడం ప్రజలకు మేలుచేస్తుంది.' అని పవన్ పేర్కొన్నారు.

## విపక్షనేత హోదా ఇస్తేనే సభకు వస్తా

దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు..ఎమ్మెల్సీలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. "ప్రతిపక్షనేత హోదాను సభాపతి ప్రకటిస్తేనే శాసనసభకు వస్తాను. అసెంబ్లీకి సమాంతరంగా నేను ఎంచుకున్న మీడియాతో మాట్లాడతా. సభలో మాట్లాడాలనుకున్న ప్రజా సమస్యలను ప్రెస్ ద్వారా వెల్లడిస్తాను" అని తెలిపారు. శాంతిభద్రతలు, మెడికల్‌కాలేజీలు, యూరియా, అధిక ఎమ్మార్పీకి లిక్కర్ అమ్మకాలు, సూపర్ సిక్స్-సూపర్ హిట్...ఇలా పలు అంశాలపై మండలిలో నిలదీయాలని అక్కడ విపక్షనేత బొత్సను కోరారు.

**ప్రభుత్వానికి బాధ్యత లేదు: బొత్స** ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదని శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్సీలు గురువారం సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన ఆసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడారు. సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం, మంత్రులు బాధ్యతారహితంగా సమాధానాలు చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. 50 ఏళ్లకే పెన్షన్, కల్తీ మద్యంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి సమాధానాలు లేవన్నారు. తిరుపతి, సింహాచలం ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు, దేవుడంటే ప్రభుత్వానికి లెక్కలేదని మండిపడ్డారు.

**పేదల పట్టాల రద్దు అధికారం మీకెవరిచ్చారు?**

'చంద్రబాబూ... పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిమరీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు?' అని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించారు. గురువారం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'మీకు అధికారం ఇచ్చింది పేదలపై కత్తి కట్టడానికా? వారి సొంతింటి కలను నాశనం చేయడానికా? మీది పేదలకు ఏదైనా ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి అందుతున్న వాటిని తీసేసే రద్దుల ప్రభుత్వం అని, మీరు పేదల వ్యతిరేకి అని మరోసారి రుజువయింది. మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? తక్షణం ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలి' అని జగన్ డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో పట్టాలు ఎంతమందికి, ఎంత ఖర్చుపెట్టి ఇచ్చిందీ వివరించారు.

## 5 ప్రధాన ఆలయాలకు ఛైర్మన్లు

**శ్రీశైలం దేవస్థానానికి పోతుగుంట రమేశ్‌నాయుడు**

**దుర్గమ్మ ఆలయానికి బొర్రా రాధాకృష్ణ నియామకం**

రాష్ట్రంలోని ఐదు ప్రధాన ఆలయాలకు ఛైర్మన్లను నియమిస్తూ కూటమి ప్రభుత్వం నిర?యం తీసుకుంది. శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా పోతుగుంట రమేశ్ నాయుడు, శ్రీకాళహస్తిలోని శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయానికి కొట్టె సాయిప్రసాద్, కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానానికి వి.సురేంద్ర బాబు (మణినాయుడు), విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయానికి బొర్రా రాధాకృష? (గాంధీ), వాడపల్లిలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్‌గా ముదునూరి వెంకట్రాజు నియమితులయ్యారు. అలాగే టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీలకు అధ్యక్షులను నియమించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, హిమాయత్‌నగర్, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, విశాపట్నంలోని కమిటీలకు వరుసగా.. ఏవీరెడ్డి, నేమూరి శంకర్ గౌడ్, వీరాంజనేయులు, ఎదుగుండ్ల సుమంత్ రెడ్డి, గౌతమ్ సింగానియా, వెంకట పట్టాభిరామ్ చోడే నియమితులయ్యారు.

## మండలి నుంచి వైసీపీ వాకౌట్...
## మంత్రుల తీరుపై బొత్స ఫైర్

భక్తుల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన విషయంపై కూడా హుందాతనం లేకుండా మాట్లాడారని మండిపడ్డారు. దేవాలయాల విషయంలో నిర్లక్ష్యంగా సమాధానమిచ్చిన సంబంధిత మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి దేవుడి పట్ల, భక్తుల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ఈ ఘటనతో స్పష్టమైందన్నారు. ఇదే కాకుండా ఇతర అంశాల్లోనూ మంత్రుల వైఖరి ఇలాగే ఉందని బొత్స ఆరోపించారు. 50 ఏళ్లకే పింఛను ఇస్తామన్న హామీ గురించి అడిగితే సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు, కల్తీ మద్యం, బెల్ట్ షాపులపై అడిగిన ప్రశ్నలకు కూడా డొంకతిరుగుడు సమాధానాలు చెప్పారని దుయ్యబట్టారు. రైతులు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులపై చర్చిద్దామన్నా ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు. మండలిలో జరిగే చర్చలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలి కానీ, ప్రస్తుత ప్రభుత్వంలో ఆ పరిస్థితి కనిపించడం లేదని బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

## 150 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా నిలిచిపోయిన పనులన్నింటినీ పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర?యం తీసుకుంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించడంతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 2.47 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే పనులను పునః ప్రారంభించనుంది. ఈ రెండు జిల్లాల ఆయకట్టు ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టులో ఉండేది. ప్రాజెక్టుల రీ-ఇంజనీరింగ్‌లో భాగంగా గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజె క్టును చేపట్టడంతో తుమ్మిడిహెట్టి బ్యారేజీతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల ఆయకట్టు మాయమైంది. కాళేశ్వరం బ్యారేజీలు విఫలమవడంతో రేవంత్ సర్కారు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పునరుద్ధరించాలని సూత్రప్రాయంగా నిర?యం తీసుకుంది. అక్కడ 150 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మించాలని కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పలు దఫాలుగా అధికారులతో సమీక్ష చేపట్టారు. బ్యారేజీ నిర్మాణం, ముంపు, నీటి లభ్యత తదితరాలపై చర్చించారు. తాజాగా ఈ ప్రాజెక్టు పునరుద్ధరణలో భాగంగా ప్రాణహిత-చేవెళ్ల డీపీఆర్‌ను సవరించాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు.

# ఉలిందకొండ రవి



# సేవే నిజమైన రాజకీయమని నమ్మకం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు, కల్లూరు అర్బన్ టూ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి గత నాలుగేళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారానికై అహర్నిశలు శ్రమిస్తున్నారు. 19వ వాడు మాధవ నగర్ కాలనీకి చెందిన ఈ సాధారణ యువకుడు, ఇప్పుడు పార్టీ నమ్మకాన్ని సొంతం చేసుకుని ముఖ్య భాద్యతలు చేపట్టారు. ప్రజల కోసం పనిచేయడమే రాజకీయతనని ఆయన నమ్మకం.

**ఆయన సేవా జాబితా** – "పుట్టినరోజుల సందరాల్లోనే కాకుండా, అవకాశమొచ్చినప్పుడల్లా రక్తదాన శిబిరాలు నిర్వహించాను." – "అనాధ పిల్లలకు అన్నదానం చేస్తూ, వారు సంతోషంగా తినడం చూడటం నా ఆనందం." – "వ ృద్ధులకు అండగా నిలబడి, వారికి అవసరమైన మద్దతు ఇవ్వడం నా కర్తవ్యంగా భావించాను." – "ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా సాధారణ కుటుంబాలకు వైద్య సహాయం అందించడం నా ప్రధాన ధ్యేయం."

**మానవతా ద ృక్పథం మూగజంతువులకూ పరామర్శ** రవి ఒక సామాన్య కార్యకర్తగానే కాకుండా, మానవతా విలువలను ఆచరణలో పెట్టే వ్యక్తి. "మనుషులకే కాకుండా, మూగజీవులకీ భరోసా కావాలి" అని నమ్మే ఆయన, ప్రతిరోజూ వీధుల్లో తిరిగే కుక్కలు, గేదెలకు బిస్కెట్లు మరియు బ్రెడ్ ముక్కలు పెడుతూ ఉంటారు. ఈ చిన్న ప్రయత్నం ఆయన దయా హ ృదయానికి నిదర్శనం.

**"జీవనోపాధి వేరు – లక్ష్యం వేరు"** నేను టైలర్‌గా నా జీవనోపాధి సాగిస్తున్నాను. కానీ ఖాళీ సమయం మొత్తం పార్టీకి, ప్రజలకు అంకితం చేస్తాను. నా శ్రమతో సంపాదించిన ఆదాయాన్ని సమాజానికి ఉపకారమయ్యేలా ఖర్చు చేయగలగడం నాకు గర్వకారణం"లి అని రవి చెప్పారు.

**కొత్త బాధ్యత కొత్త ఉత్సాహం** ఇప్పుడు పార్టీ తన అంకితభావాన్ని గుర్తించి లికల్లూరు అర్బన్ టూ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఆయనకు గౌరవంగా భావిస్తున్న విషయం.

"ఇది పదవి కాదు, మరింత బాధ్యత. పార్టీ బలోపేతం చేస్తూ, ప్రజలకు మరింత చేరువ అవడమే నా ప్రాధాన్యం" అని రవి ధైర్యంగా పేర్కొన్నారు. **ముగింపు** సాధారణ టైలర్ నుంచి ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని నింపిన కార్యకర్తగా ఎదిగిన ఉలిందకొండ రవి, ఇప్పుడు పార్టీకి అవసరమైన స్థంభంలా నిలుస్తున్నారు. సేవను రాజకీయంగా కాకుండా, రాజకీయాన్ని సేవ మార్గంగా మలుచుకోవడం ఆయన నిజమైన విజయగాథ.

**"ప్రజలకు ఉపయోగం కావడం మాత్రమే నా ఆశయం" రవి చెబుతూ**

ఇటీవల నాలుగేళ్లుగా పార్టీ కోసం క ృషి చేశాను. వాడలో గానీ, కాలనీలో గానీ ఎలాంటి సమస్య వచ్చినా అది నా బాధ్యతగా భావించి అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి శ్రమించాను. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సిద్ధాంతాలు నాకు మార్గదర్శకం. రాజకీయమంటే పదవి కోసమే కాదు, నిజమైన సేవ కోసం"అన్నారు.





## నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలారా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండండి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల మెడికల్ కాలేజ్ పై వైసిపి నాయకులు చేస్తున్న అవాస్తవ ప్రచారాలను ఖండిస్తూ, వైసీపీ కుటిల రాజకీయాలను ఎండకడుతూ టీడీపీ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మరియు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ బహిరంగ చర్చకు రాబోతున్నారు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ నాయకులతో నంద్యాల మెడికల్ కాలేజీ వద్ద ఈ బహిరంగ చర్చలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.

## బండి ఆత్మకూరులో ఆయుష్ పోగ్రామ్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబరు 18** బండి ఆత్మకూరు లోని ఆయుర్వేద ఆసుపత్రిలో గురువారం ఆయుష్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కింద ఈ ప్రోగ్రామ్ను నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో హెూమియో ఆయుర్వేదం యునాని వైద్య విభాగాలకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు. సందర్భంగా జరిగిన ఒక సమాజంలో నంద్యాల హెూమియో వైద్యాధికారి అరుణ మాట్లాడుతూ స్త్రీలు మానసికంగా ద ృఢంగా ఉండాలంటే ధైర్యం ఉండాలన్నారు. అమ్మాయిలు ఏడడుగుల మల్లెపూలు అంత సున్నిత మనస్కులై ఉంటారని అందరు అంటుంటారని ఈ మాటలను ఎవరు నమ్మవద్దు అన్నారు అమ్మాయిలకు అంటే ద ృడమైన వారు బలమైన వారు ఎవరూ లేరన్నారు. స్త్రీ అంటే ఆదిశక్తి అని స్త్రీని దైవంతో పోలుస్తారని అన్నారు. సమాజంలో నేడు అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళలు ఆరోగ్యకరంగా ఉండాలంటే రక్తహీనత లేకుండా చూసుకోవాలని అన్నారు. పౌష్టిక ఆహారంలో లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ఆయుష్ పోగ్రామ్ ను నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఆయుష్ విభాగాలైన ఆయుర్వేద హెూమియోపతి యునాని వైద్య విభాగాలకు సంబంధించిన వైద్యాధికారులు అరుణ సురేష్ జవాడి,మార్టిన్, యశోదర, బండి ఆత్మకూరు, ఆయుర్వేద వైద్యాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు గ్యాస్టిక్ సమస్యలు జాయింట్ పెయింట్స్ పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను గుర్తించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అంతకంటే ముందు యోగా నిపుణులు నాగేశ్వరరావు పిల్లల చేత పలు ఆసనాలను వేయించారు.



## ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాలి

**ఉపాధి హామీ కూలీలకు 50 కేజీల బియ్యం నూనె కందిపప్పు సరఫరా చేయాలి**

**ఆంధ్రప్రదేశ వ్యవసాయ కార్మిక సంఘం ,(సిపిఐ) నాయకుల డిమాండు**



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 18** ఉపాధి కూలీలకు నిత్యవసర వస్తువులు 50 కేజీల బియ్యం కేజీ కందిపప్పు కేజీ మంచి నూనె చింతపండు ఇవ్వాలని కుగురువారం ఆదోని మండల ఎంపిడిఓ జనార్ధన్ గారికి మరియు డిపిఓ గారికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారువ్యవసాయ కారం సంఘం మండల అధ్యక్షులు కొత్తూరు గంగన్న ముఖ్య అతిథులుగా %జూ×% మండల కార్యదర్శి కల్లుబావి రాజు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి ఎల్లప్ప కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ కల్లుబావిరాజు మాట్లాడుతూ20 రోజుల నుండి వర్షాలు కురుస్తున్నటువంటి వలన ఉపాధి కూలీలకు పనులు లేకుండా ఉన్నవి రైతులు పొలంలో కూడా పనులు లేకుండా పస్తులు ఉండే విధంగా ఉన్నారు మండల అధికారులు మండలంలో ఉన్న ఉపాధి పనులు పన్నులకు జాబ్ కార్డ ఉన్నవారికి మొత్తం అందరికీ ఉచితంగా 50 కేజీల బియ్యము మంచి నూనె కందిపప్పు చక్కెర ఉప్పు ఇంకా చింతపండు సహా తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను రేషన్ డీలర్ శాప ద్వారా ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారుల ద ృష్టికి తమరు తీసుకుని వెళ్లి ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేస్తారని అలాగే గతంలో ఉన్న పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ బకాయిలు డబ్బులను చెల్లించి కార్మికులను ఆదుకోవాల్సిందిగా నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో మండగిరి శేషప్ప వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దొడ్డనగేరి శంకరప్ప మాజీ సర్పంచ్ కొత్తూరు హనుమంతు సోమశేఖర్ రెడ్డి కొత్తూరు మునియప్ప బేకి ఈరన్న రంగప్ప తదితరులు పాల్గొన్నారు

## ఆదోని జిల్లా సాధించేంతవరకు పోరాటం ఆగేదే లేదు ఆదోని జిల్లా సాధన కమిటీ,



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 18** ఆదోని ని జిల్లా సాధించేంతవరకు పోరాటం తగ్గలేదు అని ఆదోని జిల్లా సాధన కమిటీ నాయకులు దస్తగిరి నాయుడు ,పగిడాల కోదండ అన్నారు. వారు మాట్లాడుతూ 25-9- 2025 వ తారీకున శుక్రవారం ఉదయం 10:00నుంచి12:30 వరకు మంగళ ఆంజనేయ స్వామి గుడి యందు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. కావున ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయపార్టీలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మరియు ఉద్యోగ సంఘాలు వ్యాపార సంఘాలు అన్ని రకాల అసోసియేషన్స్, మరియు దేవాలయాలు అర్చకుల సంఘం, ప్రైవేట్ కళాశాల యూనియన్స్, పాఠశాల సంఘాలు ఆదోని డివిజన్ నందు ఉన్నటువంటి ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం అందరూ కూడా రౌండ్ టేబుల్ సమావేశం ప్రతి ఒక్కరు కూడా రావలసిందిగాకోరినారు

# ప్రధాని మోడీ జన్మదినం కర్నూలులో సేవా కార్యక్రమాలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజును పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలో సేవా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 'సేవా పక్వాడ'లో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి వరకు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా కర్నూలులోని పుల్లారెడ్డి కాలేజ్ పక్కన ఉన్న విజ్ఞాన మందిరం అనాథ శిశు మందిరంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చామకూర వీరప్ప, జిల్లా నాయకులు కట్టుబడి రఘునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నగరూరు రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలతి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయుడు, మదనమోహన్ ఆచారి, సోమేశ్వర ఆచారి, రవితేజ, విజయ్ కుమార్, రవి, శారద కుమారి, రామక ృష? తదితరులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని నాయకులు పేర్కొన్నారు.

## ఎన్నికల కమిషన్ పని తీరుపై పౌరులు అవగాహన పొందాలి.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ పనితీరుపై శిక్షణా తరగతులు జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మ రెడ్డి సారాధ్యములో కర్నూలు నగరము లోని బ్రహ్మ రెడ్డి హాస్పిటల్ ఆ వరణములో జరగడం జరిగింది. ఈ శిక్షణా తరగతులకు నంద్యాల జిల్లా నుండీ, అనంతపురం జిల్లా నుండీ, కర్నూలు జిల్లా నుండీ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా మరియు మండల భాద్యులు 35 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది. డాక్టర్. బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ నేడు దేశ వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ పని తీరుపై అనేక అనుమానాలు వచ్చే విధముగా ప్రవరించడం ఇది దేశ ప్రజాస్వామ్యనికి ప్రమాదం అనితెలుపుతూ ప్రజాస్వామ్య మును కాపాడుకోవాల్సిన భాద్యత భారత దేశంలో ని ప్రతి పౌరుడి భాద్యత. కావున మా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ద్వారా రాష్ట్ర వ్యాపితంగా జిల్లా ల వారిగా ఎన్నికల కమిషన్ పని తీరు పై ప్రజలకు అవగాహన, శిక్షణా తరగతులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నింస్తున్నాము అని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రామ క ృష? రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్, అనంతపురం నుండీ జిల్లా అధ్యక్షులు అల్తాఫ్,, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివుడు, జిల్లా కోశాధికారి టి వి రెడ్డి,, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్, జిల్లా కోశాధికారి గద్వాళా ఈరన్న జానవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శేషాద్రి రెడ్డి మరియు ఐక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన..? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా...?

**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18:(** ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం వహిస్తోందని బి ఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. సందర్భంగా భూక్య జంపన్నమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "అత్యవసర శస్త్రచికిత్సలు వాయిదా పడుతున్నాయి%ొా% ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు డబ్బుల కోసం తల్లడిల్లుతున్నారు. ఇది ప్రజా పాలన? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా?" అని జంపన్న మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం తెలంగాణ పేదలకు ఆపన్నహస్తమని, దాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాలు, బకాయిల పేరుతో నిరపరాధుల ప్రాణాలు బలిగాకూడదని జంపన్న హెచ్చరించారు. "ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు" అని జంపన్న హెచ్చరించారు.

## మల్లూరులక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకులిఫ్ట్(వంతెన) ను నిర్మించాలి

**– ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.**

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 18, )** మంగపేట మండలం మల్లూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రఖ్యాత గల మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎత్తైన ప్రాంతంలో ఉన్నందున ఈ యొక్క గుడి ప్రాంగణంలోకి వెళ్లేందుకు ఎత్తైన మెట్లు గుట్ట గా ఉండటంవల్ల భక్తులు ముఖ్యంగా వికలాంగులు వ ృద్ధులు ఎక్కకుండా ఇబ్బందులకు గురవుతున్నారు కావున ఈ యొక్క దేవస్థానమునకు లిఫ్ట్(వంతెన) ను ఏర్పరచవలసిందిగా కలెక్టర్. దివాకర టి ఎస్, ఐ.ఎ.ఎస్ ని కలిసి వారికి వినతి పత్రం అందించి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, పి ఎస్ సి ఎస్ సొసైటీ చైర్మన్ ఎర్రబెల్లి గోపాలరావు, మాజీ పీఏసీ చైర్మన్ వేల్పూరు సత్యనారాయణరావు, ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గడ్డం భద్రయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముదుతన పెల్లి మోహన్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రకృతి ప్రేమికులకు ఉచితంగా మొక్కల పంపిణీ

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**ఆసక్తిగల వారు సచివాలయాల్లో వివరాలు నమోదు చేయాలి**

**సెప్టెంబర్ 20న కార్పొరేషన్ కార్యాలయం, శానిటేషన్ డివిజన్లలో మొక్కల పంపిణీ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో "స్వర? ఆంధ్ర %--% స్వఛ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "హరిత ఆంధ్ర" పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఇంటి మేడపై, అపార్టుమెంట్ల బాల్కనీలలో మొక్కలు, పండ్ల చెట్లు, కూరగాయలు పెంచే వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆసక్తిగల వారు తమ వివరాలను సంబంధిత సచివాలయ పరిధిలోని శానిటేషన్ కార్యదర్శుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదైన తోటలను శానిటేషన్ కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పరిశీలించి ఉత్తమమైన వారిని ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ నెల 20న నగరపాలక సంస్థ కార్యాలయం మరియు 16 శానిటేషన్ డివిజన్లలో పచ్చ సుంకేసుల/పెల్టోఫోరం, గుల్మోహార్/ఎర్ర సుంకేసుల, కొండతంగేడు, గంగరావి, సీతాఫలం, తపస్సి, కానుగ, జామ, వేప వంటి తొమ్మిది రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గృహం, కార్యాలయం, పాఠశాల, హాస్టల్ ఒక తోటగా మారితే, కర్నూలు నిజమైన స్వఛ్ఛ హరిత నగరంగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థలు తమ పరిసరాలను హరిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాలు, స్వఛ్ఛరేద సంస్థలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కమిషనర్ కోరారు .



# డెంగ్యూ అనుమానిత కేసు నమోదు

**పారిశుద్ధ్య పనులు చేపట్టిన సిబ్బంది**



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 18: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామానికి చెందిన దాసరి ధనుష్(14) అనే యువకుడికి డెంగ్యూ వ్యాధి సోకినట్లు అనుమానాస్పద కేసును నమోదు చేసినట్లు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నుండి సంబంధిత మలేరియా అధికారులకు సమాచారం అందింది. సింగవరం గ్రామానికి చెందిన ధనుష్ అనే యువకుడు 14 రోజులుగా జ్వరంతో బాధపడుతూ నంద్యాల ఉదయానందా, శాంతిరాం ఆసుపత్రులలో చికిత్స పొందుతూ తర్వాత కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరాడు. అక్కడ వైద్యులు ధనుష్ ను పరీక్షించిన మేరకు డెంగ్యూ వ్యాధి సోకినట్లుగా అనుమానాస్పద కేసును నమోదు చేశారు. ఈ మేరకు నంద్యాల జిల్లా మలేరియా అధికారులకు సమాచారం అందిన మేరకు సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి గురువారం సింగవరం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వైద్య సిబ్బంది చేపట్టిన పనులను గురించి విచారించారు. వైద్య సిబ్బంది ఇంటింటా ఫీవర్ సర్వేను నిర్వహించారు. పెరిత్రం అనే మందును దాదాపు 40 ఇళ్ల వరకు పిచికారి చేశారు. గ్రామంలో ఫా గింగ్ చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. హెల్త్ అసిస్టెంట్లు మోహన్ నాయక్, రమణ బాయ్, ఆశా వర్కర్లు జయమ్మ, సారమ్మ, జోజమ్మలు పాల్గొన్నారు.

**నీటిని కాచి తాగండి** ప్రస్తుతం గ్రామాలలో అపరిశుభ్రమైన వాతావరణ పరిసరాల కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజలు నీటిని కాచి వడబోసుకొని తాగాలని ఆయన సూచించారు. సింగవరం గ్రామంలో వైద్యశాఖ పరంగా అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు జ్వరం బారిన పడితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స పొందాలని ఆయన సూచించారు.



# సంయుక్తంగా అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించాలి





**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**ప్లానింగ్, అమినిటీస్, వెలేర్ కార్యదర్శులతో బృందం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో అనధికార లేఅవుట్లను ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా ప్రజలు క్రమబద్ధీకరించుకునేలా పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ విభాగ అధికారులు, ప్లానింగ్, అమినిటీస్, వెలేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో 150 కి పైగా అనధికార లేఅవుట్లు ఉన్నాయని, వాటన్నింటినీ సంబంధిత ప్రజలు క్రమబద్ధీకరించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా ప్లానింగ్, అమినిటీస్, వెలేర్ కార్యదర్శులు సంయుక్త బృందంగా ఏర్పడి, ఆయా సచివాలయ పరిధిలో అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను త్వరితగతిన గుర్తించాలని ఆదేశించారు. అనంతరం ప్లానింగ్ కార్యదర్శులు సేకరించిన కచ్చితమైన వివరాలపై సంతకం చేసి అందించాలని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణదారులకు తుది నోటీసులు జారీ చేయాలని, ఎల్.ఆర్.ఎస్. పథకంలో నమోదు చేసుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించొద్దని హెచ్చరించారు. ఎల్.ఆర్.ఎస్. పథకానికి ఇప్పటివరకు 843 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నగరంలో ఒక్క అక్రమ నిర్మాణం కూడా మిగలకుండా ఎల్.ఆర్.ఎస్. పథకం ద్వారా క్రమబద్ధీకరణ చేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డీసీపీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకోవాలి

**ఆదోని వ్యవసాయ సహాయ సంచాలకులు బాలవర్ధిరాజు.**



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 18 రైతులు వేసిన పంట వివరాలను ఆధార్, భూ సర్వే ఆధారంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తప్పనిసరి. పంట విత్తిన 15 రోజుల్లోపు నమోదు చేయాలి. ఇది పంట బీమా, రుణాలు, సబ్సిడీలు, మార్కెటింగ్ ఎం ఎస్ పి లకు ఆధారం అవుతుంది. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు, అధిక మొత్తంలో ఉల్లిపాయలు రావడం వలన కర్నూలు మార్కెట్ యార్డ్ 18%--%19 సెప్టెంబర్ 2025 తేదీలలో మూసివేయబడుతుంది. కాబట్టి రైతులు ఈ రెండు రోజుల్లో ఉల్లి పంట కోయరాదు. పొరపాటున కోసిన వారు తమ ఉత్పత్తిని యెమ్మిగనూరు మార్కెట్ యార్డ్‌కు తరలించాలి. ఆదోని డివిజన్ లో యూరియా కొరత లేదు. ఆర్ ఎస్ కె, లైసెన్స్‌డ్ డీలర్ల ద్వారా ఈ పాస్ ద్వారా పారదర్శకంగా సరఫరా జరుగుతోంది. పంట సీజన్‌కు సరిపడా స్టాక్ అందుబాటులో ఉంది. రైతులు నిశ్చింతగా పంట పనులు కొనసాగించవచ్చు.

# ఆదోని జిల్లా సాధనకై యువత ఉద్యమించాలి

**ఆదోని జిల్లా సాధన కమిటీ ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్.**

ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 18 ఆదోని ప్రాంత వెనుకబాటును తొలగించడానికి ఆదోని జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ఎందుకు అనే విషయంపై ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఆదోని ఆర్ట్స్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతూ నూర్ అహ్మద్ బ్రిటిష్ పాలనలో వర్ధిల్లిన ఆదోని ప్రాంతము 70 సంవత్సరాల క్రితం కర్నూలు జిల్లాలో కలిపినప్పటి నుంచి వివక్షకు గురైందని, నాయకుల నిర్లక్ష్యం వారి ధనదాహానికి బలైపోయింది అని అన్నారు. అదేవిధంగా కర్నూల్ లో ఉండే మంత్రులు, అధికారులు ఆదోని ప్రాంతాన్ని అంటరానిదిగా భావించడం వల్ల ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల,చిత్తశుద్ధి చూపకపోవడంతోనూ పైపెచ్చు ఆదోని ప్రాంత నాయకులు కూడా తమ స్వలాభం కోసం మాత్రమే పనిచేయడంతో ఆదోని అభివృద్ధి అసాధ్యమైపోయింది. బతుకుతెరువుకోసం గ్రామాలు వలసబాట పట్టినా నాయకుల్లో చలనం లేదని, ఆదోని ప్రాంతానికి వాటగా రావలసిన నదుల నీటిని కూడా పొలాలకు తరలించాలేని దౌర్భాగ్య స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారని విమర్శించారు. కాబట్టి ఆదోని జిల్లా ఏర్పడితేనే ఆదోని జిల్లా కేంద్రంగా ఉండి ఆదోని ప్రాంతం చుట్టుపక్కల మొత్తం ఐదునియోజకవర్గాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది వ్యవసాయం, వ్యాపారం, విద్యావైద్యం అన్ని రంగాలూ అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆదోని జిల్లా ఏర్పాటు అనేది విద్యావంతులు యువత ముందుకు వస్తేనే సాధ్యమని ప్రకటించారు. ఆదోని జిల్లాకు అడ్డుపడుతున్న దుష్టశక్తులకు బుద్ధి చెప్పి ఆదోని జిల్లా సాధించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యువతపై ఉందని పునరుద్ఘాటించారు. తమ భవిష్యత్తు కోసం యువత ఆదోని జిల్లా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ఆరేళ్లుగా పోరాడుతున్న తమపై తప్పుడు కేసులు పెట్టడం శోచనీయం. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్ని కేసులు పెట్టినా ఆదోని ప్రజల కోసం ఆదోని జిల్లా ఏర్పాటు కోసం జరిగే పోరాటంలో వెనుకంజ వేసేది లేదని ప్రకటించారు. ఆదోని జిల్లా సాధించి యువతకు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. తర్వాత పిడిఎస్ ఓ నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ మన ఆదోని ప్రాంత ప్రజల హక్కుల కోసం భారీ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆర్ ఎస్ పి ఎఫ్ నాయకులు బాలు మాట్లాడుతూ ఆదోని జిల్లా సాధించుకొని మన వాటా జలాలలతో సంవత్సరానికి మూడు పంటలు పండించుకొని మన గ్రామాలను స్వర్గసీమలుగా మార్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర యాదవ్ కుబేర స్వామి పాల్గొన్నారు.



# బాల్య వివాహాలపై అవగాహన



మహానంది, పల్లె వెలుగు బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బాలల సంరక్షణ అధికారి కే.శ్రీనివాస్, డీసీపీయు అధికారిణి సీ .సునంద కుమారి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్య వివాహాలు,బాలల హక్కులు, బాల కార్మికుల, విద్యా హక్కు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. బాలల సంరక్షణ అధికారి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ..18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు 21 సంవత్సరాల్లోపు అబ్బాయిలకు పెళ్లి చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహం ఎక్కడైనా జరుగుతుందని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, ఉమెన్ హెల్ప్ లైన్ 181 చరవాణి ద్వారా సమాచారం అందజేయాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. డీసీపీయు అధికారిణి సీ .సునంద కుమారి మాట్లాడుతూ.. అమ్మాయిలు అపరిచితుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా మనల్ని అసభ్యకరంగా మాట్లాడిన అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, హెల్ప్ లైన్ నెంబర్లుకు చెప్పాలన్నారు. అమ్మాయిలు బాగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని కోరారు. ఇంటికి వెళ్ళినప్పుడు పిల్లలు తల్లిదండ్రులతో సమయాన్ని గడపాలని, వారికి తమ జీవితంలో జరిగే ప్రతి విషయం తల్లిదండ్రులతో , ఉపాధ్యాయులతో పంచుకోవడం వల్ల సమస్యలు తీరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శక్తి యాప్ రక్షణ కవచం

**హెడ్ కానిస్టేబుల్ డీఎన్. ప్రసాద్**

మహానంది, పల్లె వెలుగు మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ఒక రక్షణ కవచంలా కాపాడుతుందని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, వన్ స్టాప్ సెంటర్, 1930, 112,100 పలు చట్టాలపై గురించి వివరించారు. వారు మాట్లాడుతూ..మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ ఫిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.




# శ్రీశైలం భారీగా మల్లన్న హుండీ ఆదాయం 3 కోట్ల 48 లక్షల 96 వేల 431 నగదు

**131 గ్రాముల 300 మిల్లి గ్రాముల బంగారం,5 కేజీల 50 గ్రాముల వెండి లభించాయి**



పల్లె వెలుగు:-నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లన్న హుండీ ఆదాయం భారీగా పెరిగింది ఈరోజు చంద్రావతి కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు జరిగింది శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, హుండీ లెక్కింపు నిర్వహించారు చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి 3 కోట్ల 46 లక్షల 96 వేల 431 రూపాయల నగదు రాబడిగా లభించిందని దేవస్థానం డిప్యూటీ కార్య నిర్వహణ అధికారి ఆర్.రమణమ్మ తెలిపారు, ఈ ఆదాయాన్ని గత 29 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్లు డిప్యూటీ కార్యనిర్వహణ అధికారి ఆర్.రమణమ్మ వెల్లడించారు ఈహుండి లెక్కింపులో నగదుతో పాటు 131 గ్రాముల 300 మిల్లి గ్రాములు బంగారం,అలానే వెండి 5 కేజీల 50 గ్రాములు లభించగా నగదు బంగారుతో పాటు 2321 యుఎస్ఏ డాలర్లు,సింగపూర్ డాలర్లు 20, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది హుండీల లెక్కింపులో డిప్యూటీ కార్యనిర్వహణ అధికారి ఆర్.రమణమ్మ పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు....

## ప్రారంభమైన నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె.

### ఓటీపి విధానాన్ని రద్దు చేయాలి.

### నేటి నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మె.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్) గురువారం ప్రారంభమైంది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఫరూక్, రమేష్ లు మాట్లాడుతూ నేటి నుండి వరసగా మూడు రోజులు తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడీఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కూడా స్టాంప్ వెండర్లు సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, భాష, ఆది నారాయణ రెడ్డి, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, యువజనవిభాగాల ఆధ్వర్యంలో ఈ నెల 19న తలపెట్టిన ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని



**బద్వేల్ సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు )** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు నియోజకవర్గంయువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థ విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈరోజు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఈ సందర్భంగా పేద విదా విద్యార్థులకు వైద్య రంగంలో ఎక్కువ అవ కాశాలు కల్పించాలనే లక్ష్యంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల 8,500 కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వీటిలో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పూర్తి చేశారు. వైద్య సహాయం మెడికల్ కాలేజీలు ద్వారా అందించాలనే దూర దృష్టితో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన చేశారు. కరోనా లాంటి విపత్కర సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ లు దో చుకున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులు పేద వారిని ఆరోజు ఆదుకున్నాయి. చంద్రబాబు 15 ఏళ్ల సీఎం పాలనలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ తీసుకురాలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేట్ పరం చేయాలని సీఎం చంద్ర బాబు నిర?యం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రూ.2 లక్షల 15 వేల కోట్లు ఏడాదిన్నర కాలంలో సీఎం చంద్రబాబు అప్పులు చేశారు. చంద్రబాబు ఇప్పటి కైనా మీ నిర?యం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వైయస్ జగన్ మోహన్ రెడ్డి మొదలు పె ట్టిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మీ ప్రభుత్వం చిత్తశుద్ధి తో పూర్తి ర్తి చేయడ చేయండి. వైయస్ఆర్సీపీ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 19న అన్ని ప్రభుత్వ మెడికల్ ఛలో కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా యువజన విభాగం, విద్యార్థి విభాగం, వాలంటరీ భాగం, మరియు జిల్లా అనుబంధ విభాగాలు ఆధ్వర్యంలో పులివెందులలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ సందర్శించి ప్రజల కు నిజాలు తెలిపే ప్రయత్నం చేద్దాం అని ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే బీవీ కృషితోనే రైతులకు సాగునీరు,

### దేశాయి చెరువును సందర్శించిన టిడిపి నాయకులు



**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 18** దేశాయి చెరువుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కృషితోనే రైతులకు సాగునీరు అందించామని టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి పేర్కొన్నారు.నందవరం మండలం హాలహర్వి గ్రామంలో దేశాయి చెరువును టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,చిన్న కొత్తిలి డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ ఎన్. గోవర్ధన్ రెడ్డి,టీడీపీ మండల కార్యదర్శి ప్రభుదాస్,ఎల్ ఎల్ సి ఎఈ,డిఈ,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా రైస్ మిల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు దేశాయ్ చెరువును సందర్శించామని,ఎమ్మెల్యే బీవీ ప్రత్యేక చొరవతోనే చిన్నకొత్తిలి డిస్ట్రిబ్యూటర్ కాలువ నుండి దేశాయి చెరువు వరకు కాలువ పూడికతీత,పటిష్టత కొరకు గ్రావెల్ ఆరు లక్షల 75 వేలు మరియు చెరువు తూము నిర్మాణం కొరకు ఆరు లక్షల 90 వేలు రూపాయలు నిధులు మంజూరయ్యాయని,పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు.దేశాయి చెరువుకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే బీవీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అలాగే గ్రామ రైతులు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.సరైన సమయానికి దేశాయి చెరువుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో సాగునీరు అందించామని,సాగునీరు అందించడంతోనే రైతులు వరి పంటలు వేసుకున్నారన్నారు.అన్నదాత సుఖీభవ కింద సీఎం చంద్రబాబు ప్రతి ఒక్క రైతుకు 7 డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతులకు యూరియా సమస్య రాకుండా కూటమికి ప్రభుత్వం యూరియాను అందించిందని అన్నారు. రైతులకు అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఎల్ ఎల్ సి ఈఈ,డిఈ,జెఈ,లస్కర్లు,సిబ్బంది లకు కూడా కృతజ్ఞ తెలుపుతున్నామని అన్నారు.అనంతరం గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ నాగరాజు,జగన్నాథ్ రెడ్డి, బోయ ఎర్రం నాయుడు,దావీదు, మణికుమార్,జి ఏసేపు బోయ బుడ్డ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ కంప్లైంట్ లను తుంగలో తొక్కుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ గారిపై సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

### ఆర్ సి ఎం ఎయిడెడ్ పోస్టుల వ్యవహారంలో అవకతవకలపై విచారణ చేయడంలో డి ఈ ఓ నిర్లక్ష్యం విడనాడాలని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డి ఈ ఓ కార్యాలయం ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది




**కడప ఇన్చార్జి సెప్టెంబర్ 18 పల్లె వెలుగు** కడప జిల్లా వ్యాప్తంగా విద్య సంస్థల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా పిజిఆర్ఎస్ కంప్లైంట్ చేస్తే వాటిపై విచారించకుండా ఆ విద్యాసంస్థల దగ్గర మామూలు తీసుకొని మమ అనిపించిన సంఘటనలు కడప జిల్లాలో ఎక్కువగా ఉన్నాయని ఎటువంటి పరిష్కారం చూపకుండా కలెక్టర్ గారికి నివేదికలు ఇవ్వకుండా ఆ పి జి ఆర్ ఎస్ కంప్లైంట్ ఎంఈఓ ల ద్వారా డీఈవో గారు క్లోజ్ చేయడం జరుగుతోంది బాధితులను పిలిచి విచారించకుండా జిల్లా విద్యాశాఖ అధికారులే ఫిర్యాదులను క్లోజ్ చేయడం శోచనీయ ఘటనని ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య(%ూశోఖీ%) రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి,టిఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల జయరాజు, పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపల్లి భాస్కర్ లు మాట్లాడుతూ డీఈఓ షంషుద్దీన్ విద్యార్థి యువజన సంఘాల వారు ఏదైనా ఫిర్యాదులు చేస్తే వాటిపైన విచారణ చేస్తున్నామని కల్లబొల్లి మాటలు చెప్పి ఆ సమస్య వారితో తన ఆఫీసుకు పిలిపించుకొని మాట్లాడుకుని వారితో ఒప్పందం చేసుకొని సమస్యలను తుంగలో తొక్కడం జరుగుతా ఉంది అలా కేశవరెడ్డి భాష్యం వంటి కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కేశవరెడ్డి పాఠశాలకు కడప నందు ఒకే క్యాంపస్లో అమ్మాయిల అబ్బాయిల పర్మిషన్ లేని హాస్టల్స్ ను నడపడం జరుగుతోంది దీనిపై కంప్లైంట్ చేస్తే ఇంతవరకు ఆ పాఠశాలపై ఎంక్వయిరీ జరిపి బాధ్యతలకు ట్రూ కాపీ అందించిన దాఖలాలు అయితే లేనే లేవు అలాగే ఆర్.సి.యం విద్యాసంస్థలకు సంబంధించి పోస్టుల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని అవినీతికి పాల్పడ్డారని వారి పైన చర్యలు తీసుకోండి అని అనేక దఫాలుగా ఉద్యమాలు చేస్తున్న ఎటువంటి చర్యలు గాని ఎంక్వయిరీ గాని జరిపి ఆ విచారణను బహిర్గతం చేసిన సంఘటనలో డీఈఓ చేయలేదని ప్రొద్దుటూరు పట్టణంలోని ఐడియల్ స్కూల్ సంబంధించి యాజమాన్యం వారి నిర్లక్ష్యం వలన తల్లికి వందనం పథకానికి అర్హులుగా ఉన్న వారికి ఆ పథకాన్ని వర్తింప చేయడంలో ఆ పాఠశాల నిర్లక్ష్యం వహించిందని ఆ పాఠశాలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేస్తున్నామని మీడియా ద్వారా బహిర్గతంగా చెప్పిన దాఖలాలు అయితే చాలా ఉన్నాయని కానీ ఇప్పటివరకు ఆ విద్యాసంస్థ నుండి విద్యార్థులను వేరొక చోటికి తరలించిన దాఖలాలు ఎంక్వైరీ జరిపిన దాఖలాలు డీఈఓ గానీ ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓ గానీ చేసిన దాఖలాలు లేవు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు పబ్లిసిటీ స్టంట్ లకు తప్పనిచ్చి డీఈఓ పరిష్కారం మార్గం చూపిన సమస్య ఒకటి లేదని ఈయన చేసిన ప్రతి పనిపై సిఐడి తో ఏసీబీ విజిలెన్స్ వారితో ప్రతి ఫైలును ఎంక్వైరీ జరిపించాలని అలాగే ఈయన వచ్చిన తర్వాత జరిగిన ప్రతి బదిలీ పైన కూడా ఎంక్వయిరీ జరిపించాలని ఉపాధ్యాయుల బదిలీలో కూడా ఈయన హస్తం ఉందని ఆర్.సి.యం విద్యాసంస్థలో ఒకచోట ఉంటే మరొక చోటికి తరలించుకుని పోయి ఉంటే అటువంటి ఎయిడెడ్ పాఠశాలకు సంబంధించిన ప్రతి షిఫ్టింగ్ ఫైలు ను తనిఖీ చేశారో లేదో బహిర్గతం చేయాలని కరుణగిరిలో ఉండే ఎయిడెడ్ స్కూలు దువ్వూరులో క్రీస్తు రాజ పురం లో ఉండే ఆర్సిఎం ఏడేడు స్కూల్ ను ఇక్కడికి బదిలీ చేయడం జరిగింది . ఇది కూడా గమనించాలని ఆర్సియంలో అక్రమాలకు పాల్పడిన యాజమాన్యంపై ఎందుకు ఇంకా క్రిమినల్ కేసులు నమోదు చేయుటకు ఎస్పీ గారి దృష్టికి తీసుకెళ్లలేదని జిల్లా కలెక్టర్ వారికి తెలియపరచలేదని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని విద్యార్థి యువజన ప్రజా సంఘాలుగా అడుగుతున్నామని ఈయన నటనతో కడప జిల్లాలో ప్రభుత్వ ప్రవేట్ కార్పొరేట్ విద్య వ్యాపారంగా తయారయ్యే ప్రమాదం ఉందని తక్షణమే ఈనను డిఇఓ బాధ్యతల నుండి తొలగించాలని నిజాయితీపరులైన మరొకరిని కడప జిల్లాకు కేటాయించాలని ఈ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి దృష్టికి విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్ గారి దృష్టికి డైరెక్టర్ విజయరామరాజు గారి దృష్టికి పార్వతి గారి దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు పి ఎస్ వై ఎఫ్ జిల్లా నాయకుడు బయన్న,ప్రవీణ్,చంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఆదోనిలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్ వద్ద ఉద్రిక్త పరిస్థితి

### ఎస్ఎఫ్ఐ నాయకులు మెడికల్ కాలేజ్ ను ప్రైవేటీకరణ ఆపాలని ధర్నా విద్యార్థి సంఘం నాయకులకు, పోలీసుల మధ్య తోపులాట.



**ఆదోని అర్బన్ పల్లి వెలుగు సెప్టెంబర్ 18** ఆదోని పట్టణంలో ఆరెకల్ గ్రామం వద్ద నిర్మాణం లో ఉన్నటువంటి మెడికల్ కాలేజ్ వద్ద గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు విద్యార్థులు శాంతియుతంగా మెడికల్ కాలేజ్ ను ప్రైవేటు పరం చేయొద్దంటూ నిరసన ధర్నా చేస్తుండగా పోలీసుల కలగజేసుకొని నిరసన కార్యక్రమం విరమించుకోవాలని కోరగా విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది ఇందులో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకుడు సాయి, తాలుక సిఐ నల్లప్పకు స్వల్ప గాయాలు అయ్యాయి ఈ తోపులాటతో విద్యార్థులు విద్యార్థులు సంఘ నాయకులు రోడ్డుపై బడయించి చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ పోలీసుల తీరు మారాలి అంటూ భారీ ఎత్తున నినాదాలు చేశారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ప్రైవేటుపరం చేస్తే ఇక ఉద్యమాలు ఉంటాయి అని హెచ్చరించారు ప్రభుత్వము యొక్క ఆలోచనను మార్చుకొని మెడికల్ కాలేజ్ ను ప్రభుత్వమే నిర్వహించాలని ఎట్టి పరిస్థితిలో మెడికల్ కాలేజీను ప్రైవేటీకరణకు మేము ఒప్పుకోమని విద్యార్థి సంఘము నాయకులు అన్నారు రానున్న రోజులు ప్రజా సంఘాలతో కలిసి విద్యార్థి సంఘం నాయకులతో కలిసి భారీ ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.




## పేద ప్రజలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు పోరాటం ఆగదు .సిపిఐ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ప్రభుత్వం ఇచ్చేంతవరకు మా పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు . స్థానిక నేషనల్ పీజీ కాలేజ్ ఆవరణలో మహిళా సమాఖ్య పట్టణ సమావేశం మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశమునకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి హాజరైనారు . అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నాలుగు విడతల్లో సచివాలయాల దగ్గర ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఇల్లు లేని నిరుపేదలతో 4000 మందితో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగిందని , ఆర్జీలను వెరిఫై చేయడంలో సచివాలయ ఉద్యోగులు గాని మున్సిపాలిటీ అధికారులు ఎమ్మార్వో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వెంటనే ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ప్రభుత్వం చెప్పిన విధంగా పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి పక్కా ఇంటికి ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు . అనంతరం ఏపీ మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పద్మావతి, ఉపాధ్యక్షులుగా సరోజమ్మ, రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా సుశీలమ్మ, సహాయ కార్యదర్శులుగా రమీజాభి, వరాలు, కోశాధికారిగా సునీత, తోపాటు 21 మందితో ఎన్నుకోవడం జరిగింది . ఈ సమావేశంలో 50 మంది మహిళలు పాల్గొనడం జరిగింది.

## నూతన మండల పాత్రికేయుల కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక

### మండల అధ్యక్షుడిగా ఈ.పార్థసారథి గౌడు

### ఉపాధ్యక్షుడిగా ఎం.ఎర్రన్న

### ప్రధాన కార్యదర్శిగా అలమద్దయ్య కోశాధికారిగా రాజు



**నందవరం పల్లె వెలుగు,సెప్టెంబర్ 17** నందవరం మండల పాత్రికేయులకమిటీ అధ్యక్షులుగా పార్థ సారథి గౌడ్,ఉపాధ్యక్షులు ఎర్రన్న,ప్రధాన కార్యదర్శి అలమద్దయ్య, కోశాధికారిగా రాజు ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులు,సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో నందవరం మండల కేంద్రంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.పాత్రికేయుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా ఎండి నారాయణ,గౌరవ సలహాదారులుగా నరసప్ప,కార్యవర్గ సభ్యులు గా కాసీం,సోమన్న,ఉపేంద్ర రెడ్డి,నరసింహ రెడ్డి,ఈరన్న,రుక్మాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తమ పిల్లలకు సైతం ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

### ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు నరసింహారాజు



**దొర్నిపాడు సెప్టెంబర్ 18 పల్లె వెలుగు న్యూస్** ప్రభుత్వ పాఠశాలలో విద్య అంటే చాలామందికి చులకన భావం కానీ ఉపాధ్యాయుడు నరసింహారాజు మాత్రం తన ఇద్దరు పిల్లలను సైతం ప్రభుత్వ పాఠశాలలోనే తోటి విద్యార్థులతో సమానంగా విద్యను భోజిస్తూ ఆదర్శ ఉపాధ్యాయులుగా నిలిచాడు, నంద్యాలజిల్లా దొర్నిపాడు మండల పరిధిలోని అమ్మిరెడ్డి నగర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. ఉపాధ్యయుడు సి ,నరసింహ రాజు విద్య భోదనలో ఉపాధ్యయు లకు ఆదర్శంగ నిలిచాడు,ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రజలకు చిన్న చూపు ఉన్నా ఈ ప్రస్తుత పరిస్థితులలో వారి ఆలోచన విధానం తప్పు అని ఉన్నత మైన విద్య భోదన చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్య యు డు,నరసింహ రాజు అమ్మిరెడ్డి నగర్ పాఠశాలలో ఎ కో ఉపాధ్యయుడు గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆ పాఠశాలలో 5తరగతులకు కలిపి మొత్తం 10మంది విద్యార్థులు కలరు అందులో తన పిల్లల ఇద్దరినీ ఎర్రగుడి దిన్నె గ్రామం నుండి తాను పనిచేసే పాఠశాలకు తీసుకోని వస్తున్నాడు ,ఈ పాఠశాల విద్యార్థుల విద్య భోధన విషయం లో తాను ఒక్కడుఅన్ని తానైవిద్య భోదనచేస్తూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తూ సహచర ఉపాధ్యయు లకు ఆదర్శంగ నిలుస్తున్నాడు. ప్రాక్టిక ల్ విధానం లో విద్యను అందించడం గొప్ప విషయం. ఇక్కడ ప్రాథమిక విద్య పొందుతున్న విద్యార్థులు ఎ ప్రైవేట్ విద్యార్థులతో అయినా పోటీ పడతాం అని చెప్పడం వారి ఆత్మ స్థైర్యానికి నిదర్శనం. రామచంద్రయ్య మాట్లాడుతూ అంకిత భావం తో పనిచేస్తున్న ఉపాధ్యయు డు, సి నరసింహ రాజు ఉపాధయు లకు దిక్సూచిలాంటి వాడు అన్నారు, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు

## నిత్యావసర సరుకుల పంపిణీ....

### అభిమానం చాటుకున్న దాదా బ్రదర్స్.

### అభిమానం పెద వారికి ఆసరాగా నిలిచింది.

**పల్లె వెలుగు నంద్యాల.** దాదా బ్రదర్స్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవనగర్ , శ్యామ్ నగర్ కు చెందిన పెద వారికి నిత్యావసర సరుకులు అందజేసిన దేవనగర్ బ్లడ్ దాదా , అతని సోదరుడు నజీర్ (కత్తి) , వారి మిత్రులునంద్యాల వైసిపి లీగల్ సెల్ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు నిత్యావసర సరుకులను అందించారు . ఈ సందర్భంగా దాదా బ్రదర్స్ సేవ భావంతో వారు చేస్తున్న పనులను అభినందించారు.



## 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్'మహిళల ఆరోగ్య శిబిరం విజయవంతం.



రుద్రవరం.పల్లె వెలుగు : ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.అమర్నాథ్ రెడ్డి, డా.నాగ శ్రీజరెడ్డి ల ఆధ్వర్యంలో 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' క్రింద గురువారం మహిళలు 52 మందికి బి.పి,51 మందికి షుగర్ 8మందికి క్యాన్సర్, టి.బి ఆరోగ్యపరీక్షలు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, కిశోర బాలికలకు %ఎ.దీ% స్థాయి పరీక్షలు ఎళీళీతుక్రమ పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహార ప్రాముఖ్యత,గురించి ఆరోగ్య విద్య అందించి వైద్య చికిత్సలు చేశారు. డాక్టర్ సుధామణి గైనకాలజిస్ట్ 52 మంది మహిళలు మరియు 44 మంది గరవేతులకు ఆరోగ్య సేవలు అందించారు. అంగన్వాడీ టీచర్స్ పోషన్ అభియాన్ క్రింద పోషకాహార స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ను జిల్లా అధికారులు డాక్టర్ కాంతారావు నాయక్, డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి తనిఖీ చేసి మహిళలలో రక్తపోటు మధుమేహం మరియు క్యాన్సర్ టి.బి వంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభతరం అవుతుందని, గరిణే స్త్రీ లు ప్రసూతి పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రసవ సమయంలో మరియు ప్రసవానంతరం ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని,స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## వెలుగు ఆఫీస్ లో డబ్బులు వసూలు..



కోసిగి, సెప్టెంబర్ - 18 (పల్లెవెలుగు): మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న సత్యమ్మ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ లను మానసికంగా ఇబ్బందులు పెడుతూ వారి నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యస్.ఈరేష్,జన చైతన్య మండల అధ్యక్షురాలు రూత్తమ్మలు ఆరోపించారు. స్థానిక వెలుగు ఆఫీస్ నందు కోసిగి మండలంలో మొత్తం 38 గ్రామ సంఘాలు ఉన్నాయి. అందులో గత రెండు రోజులుగా 15 మంది విఓఏ లను ఏటువంటి గ్రూప్ మీటింగు లేకుండా, తీర్మానం లేకుండా తన సొంత బుక్ లో రాసుకున్న తీర్మానం ప్రకారం తొలకగించడం జరిగిందని, ఇది తెలుసుకున్న విద్యార్థి నాయకులు మరి కొంతమంది కలిసి ఏపీఎం సత్యమ్మ దగ్గరికి వెళ్లి అడగడం జరిగింది. అయితే సత్యమ్మ సరైనటువంటి సమాధానం చెప్పకుండా మీరు ఎవరు నన్ను అడగడానికి, ఇది నా ఇష్టం నేను ఏమైనా చేస్తా మీరు అడగడానికి ఎవరు అని దురుసుగా వ్యవహరించడంతో మేడం తో వారు వాగ్వాదం దిగడం జరిగింది. అయితే తొలగించిన విఓఏ లు మళ్ళీ విధుల్లోకి రావాలంటే మీరు అందరూ అమౌంట్ ఇస్తే నాయకులకు, ఇంచార్జి రెడ్డికి, డి,యర్,డి,ఏ, పి,డి సార్ ఇవ్వాలని వివోలా దగ్గర దాదాపు 25 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందని వారు ఆరోపించారు. కనుక అధికారుల పేర్లు చెప్పి అవినీతికి పాల్పడిన ఏపిఎం సత్యమ్మను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తీర్మానం లేకుండా తొలగించిన విఓఏ లను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వెలుగు ఆఫీస్ లో జరిగిన అవినీతిని మొత్తం తీసుకొని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అజయ్, దేవన్న రామన్న,రాజు,జయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని..
## దళిత హక్కుల పోరాట సమితి..




కోసిగి, సెప్టెంబర్ - 18 (పల్లెవెలుగు): మండల కేంద్రంలో డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా డిహెచ్పిఎస్ జిల్లా సహాయకార్యదర్శి ఓంకార్ స్వామి, సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గత నాలుగు సంవత్సరముల నుంచి నిధులు విడుదల చెయ్యకుండా వాటిని ఇతర సంక్షేమ పథకాలు మళ్లించారని ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం సంవత్సరం అయిపోయిన కానీ ఇంతవరకు ఆ నిధులకు సంబంధించి ఎలాంటి ఆలోచన చేయ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేసి ఎస్టి కాలనీ అలాగే ఎస్సీ కాలనీ అభివ ృద్ధికి తోడ్పడాలని ఉచితంగా విద్య,వైద్యం అందించాలని, వీటితోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలీ పోరంబోకు భూములను ఎస్సీ ఎస్టీలకు పంచి కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేయాలని, గిరినేతర చేతుల్లో ఉన్న వందలాది ఎకరాల భూములను పేద గిరిజనులకు పంచాలని ఈ సందరరేగా వారు తెలియజేశారు. అలాగే దళిత గిరిజనుల అభివ ృద్ధికి తోడ్పాడాలని, ఆ నిధుల ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ వ్యవసాయ దారులకు వారి స్వయం ఉపాధి కూడా తోడ్పడుతుందని ఈ సందరరేగా వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని, చేయని పక్షంలో భవిష్యత్తులో దళిత ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాటికాపర్ల వ ృత్తిని గుర్తించి వారిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలి..
## కాటి కాపరుల సంఘం డిమాండ్..

కోసిగి, సెప్టెంబర్ - 18 (పల్లె వెలుగు): స్మశానంలో వ ృత్తిని నిర్వహించే కాటికాపర్లను గుర్తుదారులుగా గుర్తించి నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించే విధంగా అసెంబ్లీలో చర్చించాలని కాటికాపర్ల సంఘం కోసిగి మండల కార్యదర్శి హనుమంతు ఆధ్వర్యంలో మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్మశానంలో గుంతలు తీసి పూడ్చి కర్రలు పేర్చి కాల్చే కాటికాపర్లను ప్రభుత్వం వ ృత్తిదారులుగా గుర్తించకపోవడం వల్ల అనేక ఇబ్బందుల పడుతున్నామని ఆయన అన్నారు. ఇతర వ ృత్తులను గుర్తించి వారికి సహకారం అందిస్తుందని అదేవిధంగా కాటికాపర్లను ఒక వ ృత్తిగా గుర్తించి మా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవాలని వారు కోరారు. స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కర్రలు పేల్చి కాల్చే వ ృత్తిదారులను వ ృత్తిగా గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అదేవిధంగా కాటికాపర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలని వ ృత్తి పరకరాలు అందించాలని ఆరోగ్య ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని స్మశానంలో డెత్ నమోదు చేసుకోవడానికి ఇద్దరికీ పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రకాష్ జోజప్ప ఫిలిప్ వీరేష్ ఆంజనేయులు ఈరన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు



గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 18 కమీషనర్ రమేష్ బాబు గూడూరు పట్టణంలో గురువారం కమీషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు పంచాయతీలోని 18వ 19వ వార్డులో ఫాగింగ్ నిర్వహించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వర్షాభావ కారణంగా పట్టణంలో గుంతలలో రహదారి యందు నీళ్లు నిలవడంతో దోమలు ఎక్కువ అయ్యాయని దీంతో ప్రజలు జూరాల బారిన పడుతున్నారని కావున ముందు జాగ్రత్త చర్యగా పట్టణంలో ఫాగింగ్ నిర్వహించామని అన్నారు దశలవారీగా ప్రతి వార్డులు ఫాగింగ్ నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు

# చలో మెడికల్ కాలేజ్


## వైయస్సార్సిపి యువజన విభాగం ఆధ్వర్యంలో.
## పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి.



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 18 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రేపు జరగబోయే చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందరరేగా కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తును, పేద విద్యార్థుల చదువును కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు కలిసివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రాంపూర్ ఇదాయత్,సన్నీ, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు దేవా, యువజన విభాగం అధ్యక్షులు ఆసిఫ్, నల్లారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసోబు, ఆరెకల్ రాముడు, సాంబ, బీమా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా..
## స్లాట్ బుకింగ్ ద్వారా పంపిణీ..
## మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.






మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లె బుక్కాపురం, తిమ్మాపురం గ్రామాల్లో స్లాట్ బుకింగ్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ.. నాలుగు గ్రామాలకు 96 టన్నుల యూరియా వచ్చిందన్నారు. యూరియా కొరకు ఇబ్బందులు పడకుండా రైతులకు రైతు సేవా కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ ను ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం రైతు సేవ కేంద్రాల ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు.

## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా




రుద్రవరం.పల్లె వెలుగు :వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రుద్రవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందరరేగా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు దేవదానం, ఉపాధ్యక్షులు హుస్సేన్ భాష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి సుధాకర్ మాట్లాడుతూఎంతోకాలంగా పరిష్కరించకుండా పెండింగ్ ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 16 నెలలు గడిచిన వీఆర్ఏలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయలేదన్నారు. తక్షణమే వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని నామిని వీఆర్ఏలకు రెగ్యులర్ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వీఆర్ఏల జీతాలను రూ 21,000 పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు 19వ తేదీన తహసిల్దార్ కార్యాలయం 20 తేదీన ఆర్డీవో కార్యాలయం దగ్గర 22వ తేదీన కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున వీఆర్ఏలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలన్నారు. అనంతరం వీఆర్ఏ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

# రైతులు పక్వానికి వచ్చిన ఉల్లిని గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలి





## ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు సెప్టెంబర్ 18 రైతులు పక్వానికి వచ్చిన ఉల్లిని గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలని, ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం సంబంధిత రైతులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి స్టాక్ పాయింట్ ఎక్కవ ఉన్నందువలన రెండు రోజులు తాత్కాలికంగా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాల నిర్వహణ జరుగుతుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ కు 18 మంది రైతులు 1500 క్వింటాల పైగా వరకు ఉల్లిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారన్నారు. రైతులు పక్వానికి, వచ్చిన ఉల్లిని మాత్రమే గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకుని రావాలని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. రైతులు ఉల్లి పంట నాటిన 110 రోజుల తర్వాత పక్వానికి వచ్చిన తర్వాత కోత కోయాలని తక్కువ రోజుల్లో పంట కోత కోయడం ద్వార పంట సరిగ్గా ఉండదని, గిట్టుబాటు ధర సమస్యలు వస్తాయని ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు... అనంతరం మార్కెట్ యార్డ్ లో ఉల్లి పంటను తీసుకుని వచ్చిన రైతులతో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పంట సాగు, ఉత్పత్తి, అమ్మకాల వివరాల పై ఆరా తీశారు. అనంతరం ఉల్లి నాణ్యతను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ పంటకాలం పూర్తయిన వాటినే కోత కోయాలని, పరిమితి చెందని

వాటిని కోత చేయడం ద్వారా నష్టం వాటిల్లుతుందని రైతులకు సూచించారు. రైతులు తప్పనిసరిగా ఉల్లిని ఆరబెట్టి, గ్రేడింగ్ చేసి మార్కెట్ యార్డుకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మార్కెట్ యార్డ్ ఆర్.జె.డి సి.రామాంజనేయులు, ఎమ్మిగనూరు తహశీల్దార్ శేషపాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గూడూరులో ఘనంగా కోట్ల జయంతి వేడుకలు




గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 18 గూడూరు పట్టణంలో గురువారం డోన్ ఎమ్మెల్యే మాజీ కేంద్రమంత్రి శ్రీ కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి 74 జయంతి వేడుకలు కోట్ల టీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందరరేగా స్థానిక పాత బస్టాండ్ కూడలియందు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు అనంతరం గూడూరు నగర పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు చీరల పంపిణీ చేశారు ఏ సందరరేగా కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడంలో కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిని మించిన వారి జిల్లాలో ఎవరు లేరని అన్నారు కర్నూలు జిల్లాలో మచ్చలేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం సూర్య ప్రకాష్ రెడ్డి మాత్రమే అన్నారు రాబో వు రోజుల్లో రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు చేసుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమల్ రెడ్డి మధు నాగరాజు అద్దాల నాయుడు నారాయణ చెట్టు కింద సురేష్ కిషోర్ కేశవులు లక్ష్మన్న గోవిందు తదితరు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మరమ్మత్తులు:

## పైప్ లైన్ కోసం ప్రతిపాదనలు:

## ఈవో అశ్విని కుమార్:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు–** మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో ఇటీవల ప్రధాన రహదారిలో కల్వర్టు వద్ద రోడ్డు కుంగి పోవడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర అవస్థలు ఇబ్బందులు ఎదురైన సంఘటనను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించినట్లు ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప ఇతర అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈవో అశ్విని కుమార్ తక్షణ చర్యలలో భాగంగా మరమత్తు పనులు వేగవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ యర్రగుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామీణ నీటి సరఫరా పథకంలో భాగంగా పైప్ లైన్ వేసి పబ్లిక్ ట్యా ప్ ల ద్వారా నీటిని అందించేందుకు అవసరమయ్యే నిధులకు సంబంధించి ప్రతిపాదనలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ద ృష్టికి తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో ఎన్నో సంవత్సరాల నుండి మినీ ట్యాంకులు మినహా పైప్ లైన్ లేకపోవడం పట్ల కాలనీ ప్రజలు పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సదరు సమస్యను ఎమ్మెల్యే ఆదేశిస్తే నీటి సరఫరా అందించే పైప్ లైన్ సమస్య తీర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఈఓ పేర్కొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్రీడా టీ-షర్టులు పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ యామ గుర్రప్ప- రాయల్



**శిరివెళ్ళ:– పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ళ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల విద్యార్థుల ప్రోత్సాహానికి మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ముందడుగు వేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని %--% విద్యార్థులకు ప్రత్యేకంగా క్రీడా టీ–షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ… " విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనడం వల్ల శారీరక , మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు. జట్టు భావన , పోరాటపటిమ , క్రమశిక్షణ వంటి లక్షణాలు క్రీడల ద్వారా పెంపొందుతాయన్నారు. అందుకే ఈ క్రీడా టీ – షర్టులు అందజేస్తూ చిన్నారులకు ఉత్సాహం నింపుతున్నట్లు " తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సహచర నేతలు , ఉపాధ్యాయులు , గ్రామ పెద్దలు యామ గురప్ప సేవా తత్పరతను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని అవసరమని పేర్కొన్నారు. టీ – షర్టులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి , క్రీడలలో ప్రతిభ కనబరచి రాణిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహచర నాయకులు , పాఠశాల హెడ్ మాస్టర్ , టీచర్లు , పాఠశాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని యామ గురప్పకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడే ఎల్లార్తి శిక్షావలి శేషావలి ఉరుసు

## ఊరుసుకు వచ్చే భక్తులకు అన్నదానం



**హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్18** ఎల్లార్తి శేక్షావలి, షాషావలి 363 వ ఉరుసు నేడు ఈ సందర్భగా గురువారం దర్గాకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు టీడీపీ సీనియర్ నాయకుడు, పారిశ్రామిక వేత్త ఈడిగ గోవింద్ గౌడ్, టీడీపీ యువ నాయకుడు రాజేంద్ర గౌడ్ తెలిపారు..ఊరుసు కు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భగా వారు మాట్లాడుతు ఊరుసు కు రాష్ట్రం నలుమూలల నుండి వేల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగా కుండ మూడురోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, ఎస్ ఐ దిలీప్ కుమార్, టీడీపీ మండల్ కన్వీనర్ వీరన్న గౌడ, దుర్గయ్య బిజె పంపాపతి, రాజాన్న, మొయిన్, బంధప్ప, దర్గాన్న, సర్దార్,శంకరప్ప పాల్గొన్నారు



# కల్వకుర్తి: బైక్లు ఢీకొని ఇద్దరికి గాయాలు



**కల్వకుర్తి సెప్టెంబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తి మండలంలో గురువారం ఉదయం రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయాలయ్యాయి. కుర్మిద్ద గ్రామానికి చెందిన ఇద్దరు స్కూటీపై కల్వకుర్తికి వెళ్తుండగా కాటన్ మిల్లు సమీపంలో వేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన కోర్టు భవనానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయవాదులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 18** ఎమ్మిగనూరు నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయం కోసం జిల్లా ప్రదాన న్యాయమూర్తి కబర్ది టి బి టి కాలనీ లోని %=ఉదీ% గెస్ట్ హౌస్ ప్రక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు, అక్కడ కోర్టు నిర్మాణానికి అన్ని సౌకర్యలు ఉండటంతో ఆయన స్థలాన్ని పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. కోర్ట్ భవన నిర్మాణం కోసం అన్ని అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణం చేపడతాం అని అయన న్యాయవాదులకు హామీ ఇచ్చారు. ఈ స్థల పరిశీలన లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో పాటు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ %దీ%. లీలా వెంకట శేషాద్రి, ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్, న్యాయవాదులు మురళిక ృష?, రామక్రిష? నాయుడు, లింగమూర్తి, ప్రసాద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు



## వర్షాకాలంలో వాగు దాటలేకపోతున్నాం.. వంతెన నిర్మాణానికి సహకరించండి



**వెల్దండ సెప్టెంబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండా వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ పోచమ్మ గడ్డ తండా నుంచి కలకొండ తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు వర్షాకాలంలో వాగు దాటలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వంతెన నిర్మాణానికి సహకరించాలని మాజీ సర్పంచ్ పంతు నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం పోచమ్మ గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తాండ కు చెందిన వత్యావత్.పన్ని %ఘ/శీ% జోద్య కు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కు రూ. 2,6,000/ ఇరవై ఆరు వేయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంతు నాయక్, హనుమంతు నాయక్, గోవర్ధన్, లక్ష్మణ్ నాయక్, గణేష్, రాజేందర్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆసరా...సీఎం సహాయ నిధి



**వెల్దండ సెప్టెంబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక**: వెల్దండ మండల పరిధిలో పెద్దాపూర్ గ్రామానికి చెందిన సూసు గండ్ల. విజేందర్ రెడ్డి %ం/శీ% సత్య కీర్తి రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 26,500/- చెక్కును గురువారం పెద్దాపూర్ గ్రామ చౌరస్తాలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల. క ృష? బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకటయ్య, కాటిక రాములు, హరిలాల్, సుధాకర్, శ్రీను, అనిల్, ప్రవీణ్ నాయక్, ధన్వంతరి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఊపిరిలా... ఉప్పల ట్రస్టు ఆర్థిక సహాయం

**వెల్దండ సెప్టెంబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాలే. యాదమ్మ కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడుతూ గురువారం రోజున మరణించడం జరిగింది. ఈ విషయాన్ని అజిలాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల.వెంకటేష్ మ ృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కాలే జంగయ్యకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని .రమేష్ గౌడ్, కొప్పు .క ృష?య్య, రవికుమార్, కాలే నరసింహ, కుమార్, శంకర్, కొండల్, నల్లపల్లి నరసింహ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మన ఆరోగ్యం మన చేతుల్లో



**గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 18** మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని అసంక్రమిత వ్యాధుల నియంత్రణ అధికారి మహేశ్వర ప్రసాద్ అన్నారు గురువారం కే నాగలాపురం పరిధిలోని పర్ల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కొన్ని కారణాలవల్ల వ్యాధులు రాకుండా ఉండాలంటే జీవనశైలిని మార్చుకోవాలని అన్నారు షుగర్ రావడానికి ప్రధాన కారణం వంశపారపర్యంగా లేదా మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉండడంతో అలాగే జంక్ ఫుడ్ తినడం వ్యాయామం చేయకపోవడం పొగాకు మద్యం అలవాటు వల్ల షుగర్ రక్తపోటు వ్యాధులు వచ్చేందుకు ప్రధాన కారణం అని తెలిపారు కావున మన ఆరోగ్యవిధివిధానాలు మార్చు కొని మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీదేవి ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సుధాకర్ పర్యవేక్షకులు ధర్మ శేఖర్ ఆరోగ్య అధికారి అరుణ జ్యోతి ఆరోగ్య కార్యకర్తలు రజిని సునీత ప్రొజెచ నీస్ట్ ఖలీల్ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# మహానంది క్షేత్రంలో దసరా ఏర్పాట్లు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే దేవీశరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గురువారం దేవస్థానం అధికారులు త్రయోదశ కుండాత్మక శతచండీయాగమునకు హోమగుండాలు, కలశస్థాపన పీఠాలు, యాగశాలకు శాశ్వతంగా లైట్లు,ఫ్యాన్లు, విద్యుత్ పనులను ప్రారంభించారు. ఈ పనులను ఈవో పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు.



## గోరుకల్లు రిజర్వాయర్ రక్షణ పనులు నాణ్యతతో చేపట్టండి: కలెక్టర్



**పాణ్యం, సెప్టెంబర్ 18, పల్లె వెలుగు:** పాణ్యం నుండి గోరుకల్లు రిజర్వాయర్ వరకు 6.29 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారి పనులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం సాయంత్రం పరిశీలించారు.కొండజుటూరు,గోరుకల్ , ఎస్ కొట్టాల,దుర్వేసి గ్రామాలను కలుపుతూ 13.125 కి.మీ.పొడవున 6.29 కోట్ల రూపాయల వ్యయంతో పూర్తయిన రహదారి పనులను పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణం వల్ల 4 గ్రామాలకు సులభ రవాణా సౌకర్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు సంబంధించి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. రహదారి పనులు నాణ్యత ప్రమాణాలకు లోబడి, సమయానికి పూర్తయ్యేలా అధికారులు క ృషి చేసారన్నారు. అనంతరం గోరుకల్లు రిజర్వాయర్ బండ్ పై చేపట్టిన రక్షణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనులకు 2.5 కోట్ల రూపాయల నిధులు డిఎంఎఫ్ ద్వారా మంజూరయ్యాయని, అందులో ఇప్పటివరకు 60 లక్షల రూపాయల విలువైన పనులు పూర్తయ్యాయని ఎస్ఆర్బిసి ఎస్ఈ శుభకుమార్ కలెక్టర్ కు నివేదించారు. రిజర్వాయర్ బండ్ పై రక్షణ పనులు పూర్తయితే నీటి నిల్వ సామర్థ్యం పెరిగి,సాగు అవసరాలు తీర్చడంతో పాటు స్థానికులకు త్రాగునీటి సౌకర్యం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు,సాగు నీరు, రవాణా సౌకర్యాలు కల్పించడమే ఈ పనుల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల అమలులో ఎటువంటి జాప్యం చోటుచేసుకోకుండా త్వరితి గతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా మార్చాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.



# జిల్లా కలెక్టర్ ని విమర్శించే స్థాయి నీకు లేదు..

## బిఆర్ఎస్ నేత గూడవర్తి నరసింహమూర్తి వ్యా ఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు.



**ములుగు జిల్లా బ్యూరో సెప్టంబర్ 18( పల్లె వెలుగు** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు గుడవర్తి నరసింహమూర్తి సింజెంటా మొక్కజొన్న కంపెనీ పేరుతో,నకిలీ విత్తనాలు వేయించి, 900 రైతులను నష్టపరిచి, కంపెనీ నుండి పరిహారం గా వచ్చే కోట్లాది రూపాయలను గొడవర్తి నరసింహమూర్తి దోసుకుంటున్నారని ,గిరిజన రైతులు కు పంట నష్ట పరిహారం ఇప్పించి న్యాయం చేసిన, జిల్లా కలెక్టర్ ను విమర్శించే స్థాయి లేదని , గురువారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహం లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇటీవల జరిగిన బిఆర్ఎస్ నియోజకవర్గ సమావేశాల్లో కేటీఆర్ సమక్షంలో గుడవర్తి నరసింహుర్తి, ములుగు జిల్లా కలెక్టర్ పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. నకిలీ మొక్కజొన్న విత్తనాలు తో రైతాంగాన్ని నష్టపరిచి, గత మూడేళ్లుగా కంపెనీ నుండి వచ్చే పరిహారాన్ని రైతులకు పంపిణీ చేయకుండా కోట్లాది రూపాయలు స్వాహా చేశారని, ఆరోపించారు. కోట్లాది రూపాయలు దిగమింగి, రైతులను దోచుకుంటున్న నర్సింమూర్తి, రైతులు ఆందోళన చేయగా, న్యాయం చేసిన ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను విమర్శించే స్థాయి నీకు ఎక్కడిది అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారం లోకి వస్తే ములుగు జిల్లా కలెక్టర్ సంగతి చూడాలని, తన యావదాస్తి, అమ్మి,ఖర్చు పెడతానని, ప్రగల్బాలు పలికిన నరసింహమూర్తి, వెంకటాపురం ప్రాంతానికి ఏ సంవత్సరం వచ్చేవని, అసలు ఎక్కడి వారని, నీ ఆస్తి ఎంత , ఇప్పుడు ఆస్తి ఎంత, ప్రశ్నించారు. రైతులను నకిలి విత్తనాలతో మోసం చేసి దోచుకున్న కోట్లరూపాయలతో, అహంకారం పెరిగి మాట్లాడవద్దని ఎద్దేవ చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నకిలి మొక్కజొన్న విత్తనాలతో గిరిజన, గిరిజనేతర రైతుల, రక్త మాంసాలు పిండి కోట్లు సంపాదించారని ఆరో పించారు. నకిలీ విత్తనాలతో పంట నష్టపోయి, ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.సింజంటా ఆర్గనైజర్ గుడవర్తి నరసింహమూర్తి ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, హెచ్చరించారు. మీడియా సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ చిడెం మోహన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మన్య సునీల్, సీనియర్ నాయకులు బాల సాని వేణు, మద్దు కూరి ప్రసాద్, కిసాన్ కాంగ్రెస్ నేత జల్లి గంపల కళాధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంసాఇ , వాజిడ్ కాంగ్రెస్ నాయకుడు విక్రమ్, కాంగ్రెస్ నాయకులు, మాజి ఎంపిటిసి సీతాదేవి, మాజీ జెడ్పిటిసి పుష్పలత, నాయకులు కార్యకర్తలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లా టాస్ మరియు ఉల్లాస్ కోఆర్డినేటర్ కు ఘన సన్మాణం



**తెలుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు)** వెంకటాపురం మండల కేంద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సభా వేదికలో ఆదివాసి ఉపాధ్యాయ సంఘాలైన, టీఎస్ ఏటీఎఫ్ మరియు ఏ టి ఏఆధ్వర్యంలో, జిల్లా టాస్ మరియు ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టీచర్ పీర్ల కృష? బాబు దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఏటీఎఫ్ నాయకులు శ్రీ కోరం సంతోష్ కుమార్ మాట్లాడుతూ కృష? బాబు చిన్ననాటి నుంచి సేవా దృక్పథంతో ఉండేవారని, ఉన్నత చదువులు చదివి, ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించి ఈరోజు, జిల్లా స్థాయి పదవికి ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని వయోజన విద్యను బలోపేతం చేసి సంపూర? అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని ఈ సందరరేగా కోరారు. ఏటిఏ రాష్ట్ర నాయకులు పసుల సూర్యనారాయణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన వాజేడు మండలం నుంచి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చి, అంచలంచలుగా ఎదుగుతూ ఈరోజు జిల్లా స్థాయి పదవి స్వీకరించినందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే తాను ఎలా కష్టపడి పైకి ఎదిగారో, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి అంతే సహకరించాలని, సభాముఖంగా కోరడం జరిగింది. అలాగే పదవి స్వీకరణ గ్రహీత అయిన పీర్ల కృష? బాబు మాట్లాడుతూ ఆదివాసీ ఉపాధ్యాయుడినైన నన్ను జిల్లా స్థాయి టాస్ మరియు ఉల్లాస్ కోఆర్డినేటర్ గా ఎంపిక చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఆదివాసి ఉపాధ్యాయ సంఘాలు నా ఎదుగుదలను గుర్తించి, సన్మానించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఆదివాసి ఉపాధ్యాయుడిగా నాకు చాలా సంతోషం కలిగిందని చెప్పడం జరిగింది. అలాగే ఈ పదవి స్వీకరించినందుకు నాకు బాధ్యత పెరిగిందని, నా సాయశక్తుల కష్టపడి సాధ్యమైనంత వరకు ఏజెన్సీ ప్రాంత వయోజన విద్యను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరియు సంఘం రాష్ట్ర, జిల్లా మరియు మండల సభ్యులు బొగ్గుల లక్ష్మయ్య, బోదెబోయిన పరమేశ్వరరావు, చిరంజీవి , జజ్జరి నాగేశ్వరరావు , ఇందిరా దేవి, నాగమణి, , శిల్ప , భుజంగరావు , రాంబాబు, రామ్మూర్తి , శాంత కుమార్,, నాగరాజు గ, విజయలక్ష్మి , టి. విజయలక్ష్మి , సుధాకర్ , సరగ్, గణేష్, మౌనిక , నరసింహారావు , శైలజ పాల్గొన్నారు.

# కే టి ఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వెంకటాపురం లోభారీ ర్యాలీ...





**- రైతులతో రాస్తారోకో నిర్వహించిన ఆదివాసీ నవనిర్మాణ సేన**

**- రైతులు చనిపోతే కేటిఆర్ కు కన్నీళ్లు ఎందుకు రాలేదని ప్రశ్నించిన.. ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి..**

**- కలెక్టర్ జోలికి వస్తే బిఆర్ఎస్ ని ఏజెన్సీ లో రెడ్ బుక్కులో చేరుస్తాం.**

**- కేటీఆర్ దిష్టిబొమ్మ ధగ్ధం చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు**

**ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 18 ( పల్లె వెలుగు** బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల చేత మోస పోయి నష్టపోయిన రైతులకు ఐదు కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పిస్తే ములుగు జిల్లా కలెక్టర్ ను పింక్ బుక్ లో పెడతావా అని కేటీఆర్ పైన, అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉమ్మడి వరంగల్, ములుగు జిల్లా ఏజెన్సీ ఆదివాసీ రైతులకు, ప్రజలకు న్యాయం చేసే అధికారుల పైన, ఇలాంటి దుర్మార్గపు పనులకు ఒడి కడతారా.అధికారం పోయినా మార్పు రాలేదా అని కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు. కలెక్టర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల కే టి ఆర్, గూడవర్తి నర్సింహా మూర్తి కి వ్యతిరేకం గా వెంకటాపురం మండల కేంద రైతులు, గురువారం ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలోమండల,కేంద్రంలో రైతులు, ప్రజలు,భారీ ర్యాలీ నిర్వహించి, గంట సేపు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రాజకీయ విమర్శలు అధికార, ప్రతిపక్ష పార్టీల పైన చేసుకోండి. మాకేం ఇబ్బంది లేదన్నారు. కానీ చేసే రైతులకు న్యాయం చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ లాంటి అధికారుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు. ప్రజలు అధికారం ఇస్తే అధికారుల పైన కక్ష కట్టడం దిక్కుమాలిన చర్య అన్నారు. బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలను అడ్డు పెట్టుకొని ఏజెన్సీ రైతులను ఆర్థికంగా దోపిడి చేస్తూ, కోట్ల రూపాయలు సంపాదించి రైతుల ఆత్మహత్యలకు కారణం అయిన దళారీ మాటలు మీకు కన్నీళ్లు తెప్పించాయా అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కే టి ఆర్ పైన కొర్స నర్సింహా మూర్తి మండిపడ్డారు. బహుళజాతి కంపెనీల మోసాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఆదివాసీ రైతుల విషయం లో మీకు ఎందుకు కన్నీళ్లు రాలేదని ఆయన బిఆర్ పార్టీని, కే టి ఆర్ ని నిలదీశారు. గుడవర్తి నర్సిం మూర్తి ఏజెన్సీ రైతులను కోట్ల రూపాయలకు ముంచి నందుకు కే టి ఆర్ అతని ముందు శిరస్సు వంచి నమస్కరించారా అని ప్రశ్నించారు. బాధ్యతా యుతమైన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉండి ప్రజల పక్షాన నిజాయితీ గా పని చేసిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ పై ఇలాంటి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన హితువు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి అని తెలియజేసారు. ఆదివాసీ గూడెల్లో పాఠశాలలు, వైద్య సదుపాయం లేకపోతె కంటైనర్ పాఠశాలలు, కంటైనర్ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేసి విద్యా, వైద్య సదుపాయాలు అందిస్తున్న కలెక్టర్ ని ఏదైనా చేయాలనీ చుస్తే ప్రజలు మరోసారి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజలు ఓడించినా ఇంకా మీకు బుద్ధి రాలేదా అని ఏద్దేవా చేసారు. అధికారం లో ఉన్నప్పుడు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగించిన బి ఆర్ ఎస్ పార్టీ..అధికారం పోయినా ఆదివాసీల పైన అక్కసు పోలేదని అన్నారు. ఆదివాసీల పక్షాన పని చేసిన కలెక్టర్లు బి. డి శర్మ, ఎస్ ఆర్ శంకరణ్, విపి గౌతమ్, ప్రవీణ్ ప్రకాష్, గిరిధర్ , యోగితా రానా, దివ్య దేవరాజన్ లను ప్రజలు గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ములుగు జిల్లా కలెక్టర్ గా వచ్చిన దివాకరా టి ఎస్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. యావత్ ఆస్తిని పార్టీకి దారదత్తం చేస్తానని అంటున్న ఆర్గనైజర్, మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం కింద ఇస్తే బాగుంటుందని అన్నారు. 1/70 చట్టం వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఎటువంటి హక్కు ఇవ్వలేదని, వలస గిరిజనేతరులకు ఏజెన్సీ లో ఆస్తి హక్కు రద్దు అయిందని అన్నారు. ఆస్తి హక్కు రద్దు అయినప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివి అని ఆయన ప్రశ్నించారు. ఎల్ టి ఆర్ చట్టాన్ని ఉల్లాంఘించి వందల ఎకరాల భూములు కబ్జా చేసి బి ఆర్ ఎస్ కు దార దత్తం చేస్తే ఆదివాసీలు ఊరుకోరని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగడానికి కలెక్టర్ దివాకరా టి ఎస్ తో పాటు వ్యవసాయ మంత్రి తుమ్మల, జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా మంత్రి సీతక్క అని రైతులు తెలిపారు. కలెక్టర్ చిత్ర పటానికి రైతులు మహిళలు పాలాభిషేకం చేసారు. కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు. కే టి ఆర్ డౌన్, డౌన్ అని నినాదాలు చేసారు. కే టి ఆర్, గుడవర్తి నర్సింహా మూర్తి రైతులకు, కలెక్టర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, గుడవర్తిని తక్షణమే పార్టీ నుండి బహిస్కరించాలని డిమాండ్ చేసారు. గుడవర్తి యావదస్తీ పైన ఆస్తుల పైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినారు. జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మండల అధ్యక్షులు ముర్రం రాజేష్, వాజేడు మండల అధ్యక్షులు మోడెం నాగరాజు, వాసం నారాయణ, ఇసుక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు ముర్రం రామలక్ష్మి, నాయకులు పద్మ, చిలకమ్మా, సుశీల, అపర?, కాక రాజు, ఇర్ప బాబు రైతులు, ఆదివాసీ ఇసుక సహకార సంఘాల మహిళలు, ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రజలు, యువత పాల్గొన్నారు..



## లాభాల వాటాను జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం

## 40 శాతం లాభాల వాటాను పంపిణీ చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేయాలని డిమాండ్.

## బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 18, పల్లె వెలుగు** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) శ్రీరాంపూర్ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించార ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ..... సింగరేణి సంస్థ పరముగా నిర్దేశించిన ఉత్పత్తిని సాధించిన సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటించడంలో జాప్యం చేస్తున్న సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం.2024-25 ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ నుండి మార్చి గడిచిన ఆర్థిక సంవత్సరానికి ఆడిటింగ్ నివేదిక కూడా ఇప్పటివరకు ప్రకటించిన యాజమాన్యం టర్నోవర్ మాత్రం 5వేల కోట్లు వచ్చిందని ప్రకటన ద్వారా సూచనప్రాయంగా తెలియజేసిన సంస్థ అధికార ప్రతినిధులు.సంస్థ సాధించిన వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను వెంటనే పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించినారు. సింగరేణి కార్మికులు తన చెమట రక్తంతో సాధించిన ఉత్పత్తి నుండి బహుమానముగా లాభాల వాటాను పంపిణీ చేయుటకు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వాలని వారు అన్నారు. వేతనాల రూపంలో చెల్లిస్తున్నట్టు సంవత్సర ఆదాయంలో ఇన్కమ్ టాక్స్ రిటర్న్ పార్ట్ 12బి చూపించడం తగదని బహుమానముగా చూపించి బోనస్ ఇస్తున్నట్లుగా ప్రకటన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి,రాగం రాజేందర్, మంద కమలాకర్, మేకల స్వామి, జెల్ల తిరుపతి, మోతే ఓదెలు, కుంట రాజు, కిరణ్ కుమార్, కుమ్మరి చంద్ర శేఖర్, చల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ లోని అంబేద్కర్ సంఘం భవన నిధులు కాజేసి సమాజంలో పెద్దమనుషులు గా చలామణి అవుతున్న అవినీతి నాయకుల పైన చర్యలు తీసుకుంటాం

## అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు తిప్పారపు రమేష్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 18, పల్లె వెలుగు** శ్రీరాంపూర్ ఏరియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం వచ్చిన నష్టపరిహార నిధులు 5 లక్షల 6 వేల రూపాయలు దుర్వినియోగం చేసి అంబేద్కర్ వాదులుగా సమాజంలో పెద్దమనుషులుగా చలామణి అవుతూ ఐదుగురు సభ్యులతో కూడి ఒక ముఠాగా ఏర్పడి నిధులను దుర్వినియోగం చేసి యువజన సంఘం సభ్యుల ఈష్యు పై వివరణ అడుగుతే మీటింగ్ లకు రాకుండా నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతూ శ్రీరాంపూర్ ప్రజలను, యూనియన్ సభ్యులను మోసం చేస్తున్న 1) ముత్యాల సాంబయ్య, 2) బోనాసి స్వామి, 3) పెరిక సత్తయ్య, 4) అంబాల రాజేష్, 5) కాదాసి రవీందర్ అను వ్యక్తులు భవన నిర్మాణానికి సంబంధించిన నిధులను దుర్వినియోగం చేశారనీ శ్రీరాంపూర్ ఏరియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు తిప్పర రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందరరేగా తిప్పారపు రమేష్ మాట్లాడుతూ.,.. ఎన్ హెచ్ 363 రోడ్డు నిర్మాణంలో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం భవనం కోల్పోవడం జరిగిందని దానికిగాను నష్టపరిహారంగా ఐదు లక్షల ఆరువేల రూపాయల నగదు, పునరావసం క్రింద 80 గజాల స్థలం కేటాయించడం జరిగిందని కానీ ఇట్టి నిధులను గతంలో ఉన్న కమిటీ సభ్యులు ఇప్పటివరకు నూతనంగా ఏర్పాటైన కమిటీకి లెక్కలు అప్పజెప్పలేదని వారు విమర్శించారు. ఇట్టి నిధులను అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీకి అప్పగించాలనీ, ఇట్టి సూచనపై నేటి వరకు ఈ ఐదుగురు సభ్యుల ముఠా స్పందించకపోవడానికి నిరసనగా శ్రీరాంపూర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు.అందులో భాగంగానే తేదీబీ19-09-25 శుక్రవారం రోజున 10:00 గ%శీ%" లకు ఈ ముఠా సభ్యుల పేర్లను ప్రస్తావిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు.2) 21-09-25 ఆదివారం రోజున శ్రీరాంపూర్ ఏరియా వ్యాప్తంగా వాడవాడల ముఠా సభ్యుల పేర్లను ప్రస్తావిస్తూ డప్పు చప్పుళ్ళ మధ్య దండోరా వేస్తామని తెలిపారు.3) 23-09- 25 మంగళవారం రోజున శ్రీరాంపూర్ ఏరియా లోని వాడవాడలా ప్రతి దళిత కుటుంబ సభ్యుల సంతకాల సేకరణ చేపడతామని అన్నారు.4) 25- 09- 25 గురువారం రోజున అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణం కోసం జరిగిన అవకతవకలపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ కు వినతి పత్రం అందిస్తాం అన్నారు. 5) అంబేద్కర్ భవన నిర్మాణంలో అవకతవకలకు పాల్పడిన ఐదుగురి ముఠా సభ్యుల శవ యాత్ర దండోరా చప్పుల్లా మధ్య శ్రీరాంపూర్ ఏరియా లోని ప్రతి వాడలో నిర్వహిస్తామని వారు తెలిపారు.

# పకృతి సాగు.... ఆరోగ్యం బాగు



**జూపాడుబంగ్లా: సెప్టెంబర్: 18:పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తుంది. ఈ నేపథ్యంలోనే జూపాడుబంగ్లా మండలానికి చెందిన పలువురు మహిళా రైతులు ప్రకృతి సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్నారు. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. జూపాడు బంగ్లా మండలంలోని 80 బన్నూరు, తరిగోపుల, మండ్లెం గ్రామాల్లో కొంతమంది రైతుల పకృతి సేద్యం ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. వీటికి సహజ సిద్ధముగా లభించే పత్రాలు ఆవు పేడ, గోమూత్రం, గత్తం వంటి వాటితో తయారుచేసి సేంద్రియ ఎరువులు ఉపయోగిస్తున్నారు. పెట్టుబడి తక్కువే పంటలను ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద స్టాల్ ఏర్పాటుచేసి విక్రమిస్తున్నారు. సేంద్రీయ వ్యవసాయ పంటలు కావడంతో గిరాకీ ఎక్కువ, దీంతో లాభాలు అర్జిస్తున్నారు.



**- సేంద్రీయ పంటలకు మంచి గిరాకీ..** సేంద్రీయ పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. గత మూడు సంవత్సరాల నుండి సేంద్రియ విధానముతో కూరగాయలు సాగు చేస్తున్నాను. మార్కెట్లో కిలో రూ10 నుంచి రూ20 వరకు అదనముగా విక్రయిస్తున్నాము. సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన కూరగాయల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

**ఎంతో మేలు...** మండ్లేము గ్రామంలో తమ సొంత పొలం నందు 50 సెంట్లలో భూమిలో కూరగాయలు ఆకుకూరలు పండిస్తున్నాను. ప్రకృతి వ్యవసాయం కావడంతో ఖర్చు తగ్గుతుంది. రసాయన ఎరువులు పురుగుమందులు వినియోగించకుండా సొంతంగా తయారు చేసుకున్నా కషాయం ఆవు పేడ, గోమూత్రం, తదితరాలు ఎరువుగా వాడుతున్నా ము. పెట్టుబడి పోను ఏడాదికి రూ 40, వేలు మిగులుతుంది. దీంతో కుటుంబానికి అండగా ఉంటున్నాను. ఆర్థికముగా బలపడుతున్నాము.



**జయమ్మ, మండ్లెం గ్రామం** బ్రదర్ ఈ వార్త పూర్తిగా రాలేదు ఒక ఫోటో మాత్రమే వాడవు వాట్సాప్ పూర్తిగా పంపు బ్రదర్, అలాగే సందరాలు కృష? అనకాడ కొన్ని కట్ అయిపోతుంది బ్రదర్ ఒకసారి సరి చూసుకోండి.